# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 04, జనవరి 2026 16 పేజీలు




# ఆంజనేయ స్వామి మా ఇంటి ఇలవేల్పు

- కొండగట్టు గిరిప్రదక్షిణ మార్గానికి కృషి
- అవసరమైతే తానే కర సేవకుడిగా మారుతా
- ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి అండగా ఉంటా
- రెండు రాష్ట్రాల అభివృద్ధి చెందాలి
- ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- కొండగట్టు లో ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్
- కొండగట్టులో వాయుపుత్ర సదన్ ధర్మశాల నిర్మాణానికి శంకుస్థాపన
- 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** కొండగట్టు ఆంజనేయ స్వామి మా ఇంటి ఇలవేల్పు అని గిరిప్రదక్షి ణ మార్గానికి నా వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. వీరితో పాటు టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్ నాయుడు టి టి డి సభ్యులు పాల్గొన్నారు.మొదట హెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూ కు చేరుకున్న పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి



2 లో..

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ టిటిడి సహకారంతో రూ 35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని ఆయన దయతోనే



2 లో..

# వనం నుండి జనంలోకి కంకణాల

- రాష్ట్ర డీజీపి ముందు దంపతుల లొంగుబాటు
- 30 ఏండ్ల అజ్ఞాతానికి తెర

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** కరీంనగర్ పాత జిల్లాలోని పరిధీలోని కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు జెఎండబ్ల్యూపి కార్యదర్శి



కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ ఆయన భార్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంకి చెందిన అడ్లూరి ఈశ్వరి రాష్ట్ర సిసి కమిటి మెంబర్ ఇద్దరు దంపతులు తెలంగాణ రాష్ట్ర డీజీపి శశిధర్ రెడ్డి సమక్షంలో ఆయుధాలతో పాటు ఆయన ముందు లొంగిపోవడంతో రాజిరెడ్డి 30 ఏండ్ల అజ్ఞాత జీవితం వనం వీడి... జనంలోకి వచ్చాడు. రాజిరెడ్డి లొంగుబాటుతో కరీంనగర్ పాత జిల్లా పరిధీలోని అనేక మంది మావోయిస్టు హిస్ట్ లిస్ట్ లో ఉన్న నాయకులు,



16వ పేజీలో...

# మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయిది కీలకపాత్ర

**ఆమె కృషి చిరస్మరణీయం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదట బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళల విద్యాభివృద్ధికి బాటలు వేసి ఆదర్శంగా నిలిచారని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ అశ్విని వాకడే తానాజీ పేర్కొన్నారు. ఆమె కృషి వల్లే నేడు మహిళలన్నిరంగాల్లో రాణిస్తున్నారని

## ఆంజనేయ స్వామి మా ఇంటి ఇలవేల్పు

(మొదటి పేజీ తరువాయి..)

తనకు పునర్జన్మ లభించిందని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో ఆలయ అధికారులు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే అభివృద్ధి పనులకు మాట ఇచ్చినట్లు తెలిపారు.కొండగట్టు ఆంజనేయ స్వామి దయతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టడం హర్షణీయం అన్నారు. కొండగట్టు గిరి ప్రదక్షణకు మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తానే స్వయంగా కర సేవకుడిని అవుతానని మాట ఇచ్చారు. భవిష్యత్తులో సైతం ఆలయ అభివృద్ధికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కొండగట్టు ఆంజనేయ స్వామికి నిధులు కేటాయించినందుకు ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు మరియు టిటిడి కి నా ధన్యవాదాలు అని అన్నారు. కొండగట్టు అంజన్న స్వామి ఆజ్ఞ వల్లే ...అందుకే టిటిడి వారు అమోదం లభించిందని తెలిపారు. కొండగట్టు అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందించడం అభినందనియం అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఘనంగా స్వాగతం తెలిపిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిప్రదిక్షణ తెలుగు రాష్ట్రాలకి, దేశానికి కూడ రక్ష అని అన్నారు. కొండగట్టు గిరి ప్రదిక్షణ కి అందరం కలిసి కరసేవా చేద్దాం అని తెలిపారు. అలాగే కొండగట్టు ఆలయ అభివృద్ధికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మరియు తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఉత్తర తెలంగాణ పుణ్యక్షేత్రాల్లో ప్రధానమైన కొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు ఏపి ఉప ముఖ్యమంత్రి వచ్చి 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి అలయం అభివృద్ధి చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు వచ్చే దీక్ష విరమణ, దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు గదుల వసతి సముదాయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని భవిష్యత్తులో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం లాగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘటించారు. 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు సమకూర్చడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూకొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు ఏపి డిప్యూటీ సిఎం సహకారంతో 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృతజ్ఞతలు తెలిపారు.కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధిలో పాలు పంచుకున్న ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే గా ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి మరింత ఆలయం అభివృద్ధి చేయడంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, బి.మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సి. చైర్మన్ ఎన్ శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ , జిల్లా అధికారులు, ఆలయ ఈ.వో, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వనం నుండి జనంలోకి..... కంకణాల

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాపార వర్గాలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. రాజిరెడ్డితో పాటు ఛత్తీస్‌ఘడ్ సుకుమా జిల్లా పువ్వర్తి గ్రామానికి చెందిన దివంగత మావోయిస్టు హిడ్మా సహచరుడు బర్సేదేవాతో పాటు మరో 17 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీస్ ఎదుట లొంగిపోయారు. ఆపరేషన్ ఖగార్ తో అతలాకుతలం అయిన మావోయిస్టు పార్టీ చెట్టుకొకరు... పుట్టకొకరుగా పోలీసుల నిత్య ఆరణ్య శోధనతో మావోయిస్టు బలగాల మధ్య సమాచారం లేకుండా పోవడంతో మూడు నెలలుగా ముప్పతిప్పలు పడ్డ మావోయిస్టు బలగాలు పోలీస్ గాలింపు చర్యలు తట్టుకోలేక భారత ప్రభుత్వం ఇచ్చిన లొంగుబాటు పిలుపుకు ఆకర్షితులై లొంగిపోతున్నట్లు కంకణాల రాజిరెడ్డి ఛత్తీస్‌ఘడ్ మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆపరేషన్ చీఫ్ బర్సేదేవా 48 ఆయుధాలతో 20లక్షల రూపాయల నగదుతో పోలీసులకు అప్పగించి లొంగిపోయాడు. ఇదిలా ఉండగా లొంగిపోయిన రాజిరెడ్డి దంపతులకు ఒక్కొక్కరికి 25వేల రూపాయల చొప్పున తాత్కలిక ఎక్స్‌గ్రేషియా డీజీపి చెక్కుల రూపంలో వారికి అందజేశారు. ఇదిలా ఉండగా 1992-93వ సంవత్సరంలో అప్పటి పీపుల్స్ వార్ సానుభూతి పరుడుగా కొనసాగిన కంకణాల రాజిరెడ్డి



అలియాస్ వెంకటేష్ హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గవర్నమెంట్ ప్రభుత్వ పాఠశాలలో 9 నుండి 10 తరగతి వరకు విద్యా భ్యాసం చేసి ఆ తదుపరి సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతుండగా అప్పటి పీపుల్స్‌వార్ నాయకులు పల్లెర్ల మొగిళి అలియాస్ ప్రవీణ్, గాజర్ల రవి అలియాస్ గణేష్ రాజిరెడ్డికి పరిచయం అయ్యారు. పీపుల్స్‌వార్ సిద్ధాంతాలకు ఆకర్షితులైన కంకణాల రాజిరెడ్డి 1993లో పార్టీలో కార్యకలాపాలు నిర్వహిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆరు మాసాలు కరీంనగర్ జైలు జీవితం గడిపి 1995 లో నిర్భందం పెరగడంతో పార్టీలోకి వెళ్ళిపోయారు. ఆ సందర్భంగా జమ్మికుంట మండలం రాచపల్లి గ్రామంలో ఆ గ్రామ భూస్వామి రాచపల్లి రాంచంద్ర రెడ్డి ఇంటి పై వందలాది మందితో కరువు దాడికి పాల్పడ్డారు. అనంతరం పార్టీలోకి వెళ్ళిన కంకణాల రాజిరెడ్డి పెద్దపల్లి దళంలో దళ సభ్యుడిగా నియామకం అయి కొంత కాలానికి రాజిరెడ్డి పెద్దపల్లి ఏరియా కమిటీ కమాండర్ గా, కార్యదర్శిగా ఆ తర్వాత ఖమ్మం జిల్లా కమాండర్ గా మరికొంత కాలంగా చిట్యాల ఏరియా కార్యదర్శిగా పనిచేసిన కంకణాల రాజిరెడ్డి ప్రస్తుతానికి జెఎండబ్ల్యూపి (జనగామా, ములుగు, వరంగల్, పెద్దపల్లి డివిజన్) కమిటి కార్యదర్శిగా తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీలో ఏర్పడ్డ సంక్షోభంతో గత మూడు నెలలుగా దండకారణ్యం నుండి బయటికి వచ్చిన రాజిరెడ్డి రాష్ట్ర నేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ఆయన దగ్గర అనుమతులు తీసుకొని బయటకు వచ్చి పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలుస్తుంది. రాజిరెడ్డి భార్య ఈశ్వరి కొంత కాలంగా ఏవోబి (ఆంధ్ర, ఒరిస్సా బార్డర్)లో పనిచేస్తూ కేంద్ర కమిటి నాయకులు చంద్రన్న ఆధ్వర్యంలో కంప్యూటర్ ఆపరేటర్ గా ఇంతకాలం పార్టీ కార్యకలాపాలు నిర్వహించింది. కంకణాల రాజిరెడ్డి లొంగుబాటు మావోయిస్టు పార్టీకి పెద్ద దెబ్బేనని ఈ డివిజన్ లో ఇక మావోయిస్టు పార్టీ కార్యకలాపాలకు తెరపడినట్లేనని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. రాజిరెడ్డి లొంగుబాటుతో పెద్దపల్లి, జమ్మికుంట, హుజురాబాద్, హుస్నాబాద్ ప్రాంతాలలోని పార్టీకి టార్గెట్ ఉన్న కొంత మంది వ్యక్తులు ఊపిరి పీల్చుకున్నారు. రాజిరెడ్డి 30 సంవత్సరాల అజ్ఞాత జీవితానికి తెరపడింది.

## ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు పరిష్కారం అయినప్పుడే ప్రయోజనం

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు అన్ని స్థాయిలలో పూర్తిగా పరిష్కారం అయినప్పుడే ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భూ భారతి, 22ఏ, సాదా బైనామా, అసైన్డ్ భూముల దరఖాస్తులపై అన్ని మండలాల తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం వేగవంతంగా పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయపాలనతో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌కు కారణాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే, క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరమైన చోట ఆలస్యం లేకుండా నివేదికలు సమర్పించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పోర్టల్ లో అప్ లోడ్ చేస్తున్నారు కానీ ఫిజికల్ గా ఫైల్స్ పంపడం లేదని అందువల్ల ఆర్డిఒ, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో ఫైల్స్ పెండింగ్ ఉంటున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## రహదారులపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రహదారులపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో పోలీస్, రవాణా, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, వైద్య, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి పోలీస్, రవాణ, ఆర్అండ్‌బి అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ప్రమాదాల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రహదారులపై పశువుల సంచారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్,పంచాయతి రాజ్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా క్రమం తప్పక రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా పెట్రోలింగ్, అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తేవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు మరియు అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులు రోడ్డు భద్రత నియమాలు పాటించేలా ప్రచారం చేయాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో అవగాహన (ఎడ్యుకేట్), చట్టాలు అమలు (ఎన్‌ఫోర్స్), మెరుగైన రహదారి రూపకల్పన (ఇంజినీరింగ్), తక్షణ వైద్య సహాయం (ఎమర్జెన్సీ) అత్యంత కీలకమని ఆయన తెలిపారు. వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడం, మద్యం సేవించి వాహనం నడపడంపై కఠిన చర్యలు, హెల్మెట్-సీట్ బెల్ట్ తప్పనిసరి అమలు, ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర వైద్య సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.రోడ్డు భద్రత లక్ష్యంగా ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను అత్యవసర వైద్య సేవలకు తరలించిన వ్యక్తులకు రహవీర్ అవార్డుతో పాటు రూ.25 వేలు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్టీఓ సంధాని, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, ఎన్ హెచ్ ఈఈ మనోహర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, ఐరాడ్ డీఆర్ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ

కాటారం, జనవరి 3, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం ఫంక్షన్ హాల్‌లో డిఎస్పీ సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి, సైబర్ నేరాలకి గురికాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అదేవిధంగా సైబర్ ఫ్రాడ్‌ని నిర్మూలించడం గురించి డిఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. రోడ్ సేఫ్టీ గురించి వివరించారు. కార్యక్రమంలో డిఎస్పీ సూర్యనారాయణతో పాటు కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్, కాటారంలోని వివిధ వర్గాల వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల టౌన్ ఫోటో నెంబర్ 5

### మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

మున్సిపల్ ఓటర్ జాబితాలో సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇటీవల విడుదల చేసిన ఓటర్



జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా మున్సిపల్ కమిషనర్లు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఇంటి నంబర్ల ప్రతిపాదికన మున్సిపల్ కార్యాలయాల నోటీస్ బోర్డు పైన ప్రచురితం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎవరికైనా తమ ఓటు తమ ఇంటి నంబర్ కు అనుగుణంగా కాకుండా వేరే వార్డు లో పడినట్లైతే, వారు ఆక్షేపణలు ఆయా మున్సిపల్ కార్యాలయములో ఈ నెల 09 వ తేదీలోగా లిఖిత పూర్వకంగా ఆయా మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆయా వార్డులకు సంబంధించిన ఓటర్ జాబితా అక్కడ అందుబాటులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

## సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

*ప్రభాతవార్త, ఇల్లంతకుంట*

మండలములోని వెంకట్రావుపల్లెలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి పునస్కరించుకొని శనివారం చిత్రపటానికి పూలమాల వేసి



పలువురు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచు చల్ల నవీన్ రెడ్డి మాట్లాడుతూ పూలే గొప్ప సామాజిక ఉద్యమకారుని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అనగోని అవినాష్,నాయకులు మంద అనిల్,తిరుపతి, వార్డు సభ్యులు మంద బాలయ్య,జెట్టి నాగరాజు,ఐరెడ్డి రవీందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,మంద లింగం,దుద్దేడ బాల గౌడ్,మంద రాములు మామిండ్ల కనకరాజు, నల్ల శ్రీహరి,ఎండ్ర యాదగిరి,భూమి రెడ్డి, ఎండ్ర చందన్, నర్సయ్య ,మొగిలి,గొల్లపల్లి మల్లయ్య,కనుకరెడ్డి, రాజలింగం,రాజేశం ,మహేష్ ,శ్రావణ్,నిఖిల్ పాల్గొన్నారు.

## కొత్తపెల్లి శ్రీనివాస్ కు ఘనంగా సన్మానం

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన కొత్తపెల్లి శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. శనివారం రాత్రి సిరిసిల్ల పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం లో ఆర్య వైశ్య సంఘం, మహిళా



సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బు స్సా దశరథం, వేములవాడ నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు బస్సా శ్రీనివాస్, వైశ్య సంఘం అధ్యక్షులు కటకం సత్తయ్య, వైశ్య సంఘ నాయకులు అల్లాడి శ్రీనివాస్, గరిపెల్లి ప్రభాకర్, గుండ మల్లేశం, మద్ది రామచంద్రం, చేపూరి బుచ్చయ్య, చేపూరి రాజేశం, పబ్బ నాగరాజు, కటుకం శ్రీనివాస్, చిలువేరి మారుతీ, రాజురి వంశీ, మహిళా నాయకురాళ్లు ఎల్లంకి వాణి, చేపూరి జమున, అల్లాడి దేవి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి ని ఆదర్శంగా తీసుకోవాలి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుని ఉన్నతిని సాధించాలని జగిత్యాల మునిసిపల్ మాజీ చెయిర్ పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన సావిత్రిబాయి జయంతి కార్యక్రమంలో ఆవిడ పాల్గొన్నారు. ఆడపిల్లలు చదువుకోవడం తప్పు అన్నభావన ఉన్న సమాజములో మొదటి బాలికల పాఠశాలను స్థాపించి, చదువుద్వారానే మహిళలు తమ హక్కులను సాధించుకోగలరని చాటిచెప్పారని అన్నారు. కళాశాలలో బోధిస్తున్న మహిళా అధ్యాపకులను జ్యోతి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కేశెట్టి తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి, మహిళా అధ్యాపకులు రిజ్వానా, ఎస్.సునిత, వి.శిల్ప, ఆయేషాఫాతిమ, అతియా, జె.సాయిశిల్ప, సి.హెచ్ .రాగలహరి, విజయలక్ష్మి, మాధవిలత, బి.శ్రీవాణి పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఓటర్ జాబితా

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని వార్డు వైజ్ ఓటర్ల జాబితాలు ఇంటి నంబర్ల ప్రతిపాదికన ప్రజల అందుబాటులో మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రచురించబడినట్లు మున్సిపల్ కమిషనర్ ఖాదర్ పాషా తెలిపారు .ఈ జాబితాల ప్రకారం, ప్రతి ఓటరు తన ఇంటి నంబర్‌కు అనుగుణంగా సంబంధిత వార్డులో తన పేరు నమోదై ఉందో లేదో చూసుకోవాలి అన్నారు.అభ్యంతరాలు ఉన్నట్లయితే లిఖిత పూర్వక జనవరి 9వ తేదీ లోపు సిరిసిల్ల మున్సిపాలిటీ కార్యాలయంలో సమర్పించవచ్చునని అన్నారు. ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇంటి నంబర్ తదితర వివరాలలో ఏవైనా తప్పులు ఉన్నా లేదా కొత్తగా పేరు చేర్చుకోవాల్సిన అవసరం ఉన్నా, పేర్లు తొలగించాల్సిన గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును సరిగా నమోదు చేసుకోవాలని అన్నారు.






## పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయం సందర్శన దృశ్య మాలిక

*ప్రభాతవార్త/మల్యాల....*

.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ లో బేగంపేట నుండి జేఎన్టీయూ హెలిప్యాడ్ వద్ద దిగారు,....పవన్ కళ్యాణ్ చాపర్ దిగగానే ముందుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కరచాలనం చేశారు,రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సత్యం లు బొకేలు అందించి ,స్వాగతం పలికారు......అక్కడ నుండి నేరుగా రోడ్డు మార్గాన భారీ కాన్వాయ్ తో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు, ....కాన్వాయ్ లో పవన్ కళ్యాణ్ టాప్ పై కూర్చుని అభిమానులందరికీ అభివాదం చేశారు,,....పవన్ కళ్యాణ్ రాక కోసం దారి పొడవునా భారీ ఎత్తున అభిమానులు, జనసేన సైన్యం ఎదురు చూశారు, వారందరికీ పవన్ తన వాహనం పై నుండిజోష్ నింపారు, .... కొండగట్టు ఆలయం కు రాగానే ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు భారీ ఎత్తున పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ......ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాలతో ఆలయం చుట్టూ ప్రదక్షి ణలు చేసి అనంతరం గర్భగుడిలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు,....గర్భగుడిలో పవన్ కళ్యాణ్ కు వేద పండితులు అర్చకులు శ్రీ స్వామివారి సమక్షంలో ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలతో స్వామివారి ఆశీర్వాదాన్ని అందించారు,....పూజల సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్,ఎమ్మెల్యే సత్యం తో పాటు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, పాల్గొన్నారు,....ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పోలీసులు గౌరవ వందనం చేశారు,....అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా వేద పండితులు, అర్చకులు మంత్రోచ్ఛారణలతో పవన్ కళ్యాణ్ చేత టెంకాయ కొట్టించారు,....అనంతరం జరిగిన సభలో కొండగట్టు అంజన్న పలుమార్లు పవన్ కళ్యాణ్ గుర్తుచేస్తూ, తనకు అంజన్న పునర్జన్మని ఇచ్చాడని పేర్కొనడం తో సభా ప్రాంగణం జైశ్రీరామ్ జై హనుమాన్ పేరుతో మార్మోగింది, ....అంజన్న ఆలయం కు అండగా ఉంటానని గిరి ప్రదర్శనకు కూడా తన సహకారం ఉంటుందని పేర్కొనడంతో హర్షాతీరేకలు వెళ్ళు వెత్తాయి వెల్లువెత్తాయి ,....కొండగట్టు అంజన్న ఒకరి సొత్తు కాదని, ఓ పార్టీకి ఓ రాష్ట్రానికి మాత్రమే కాదని అందరి దేవుడని, పరోక్షంగా పంచులు విసిరారు, ....కొండగట్టు ఆలయ అభివృద్ధికి రానున్న రోజుల్లో టీటీడీ నుండి మరెన్నో పనులు చేపడతామన డం తో జై పవన్ అంటూ నినాదాలు చేశారు .... కొండగట్టులో చేపడుతున్న గిరిప్రదక్షి ణకు పవన్ కళ్యాణ్ సహకరించాలని మంత్రి అడ్డూరి విజ్ఞప్తి చేశారు, ....పవన్ కళ్యాణ్ రాధా సందర్భంగా 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు, ....పవన్ పర్యటన ముగిసేంతవరకు సాధారణ భక్తులని ఆలయంలోకి అనుమతించలేదు, ....హై సెక్యూరిటీతో అధికారులకు మీడియాకు కూడా పలుచోట్ల అబద్దాలు ఎదురయ్యాయి,....కొండగట్టు అంజన్న పర్యటన తో పెద్ద ఎత్తున అభిమానులతో పాటు జన సైన్య క్యాడర్ తరలిరావడం తో కొండగట్టు జెఎన్టియు మార్గం వాహనాల కాన్వాయ్, మరోవైపు జనంతో రద్దీ తో నిండిపోయింది,....వేల సంఖ్యలో ఫ్యాన్స్ తరలి రావడం సభాస్థలి వద్ద జేబుదొంగలు కూడా చేతివాటం చూపారు,....గత కొన్నాళ్లుగా కొండగట్టులో విఐపిల వాహనాలకు కొండపైకి నిషేధం ఉన్నప్పటికీ, పవన్ కళ్యాణ్ కాన్వాయ్ మాత్రం నేరుగా రాజగోపురం ముందుకు చేరింది,



## నూతనాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త :



నూతనాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ నియామకం శనివారం ఏకగ్రీవంగా జరిగింది. నూతన కమిటీ అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఉడ్నాల గంగాధర్, ప్రధాన కార్యదర్శి రాచకొండ లక్ష్మీ ్మనారాయణ, కోశాధికారి రాచకొండ దేవయ్య, కార్యవర్గ సభ్యులు ఉడ్నాల సుధాకర్, రాచకొండ రాకేష్, రాచకొండ కార్తీక్, ముత్యాల ప్రసాద్, రాజేందర్, రాచకొండ రవీందర్, చింతకుంట రవి, పెండెం రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. భోజనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం కమిషనర్ రవీందర్ అధ్యక్షతన ముదిరాజ్ సంఘాల నేత సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కవయిత్రి, విద్యావేత్త, ఈమె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశంలో మహిళల మరియు నిమ్న వర్గాల విద్యాభివృద్ధి, హక్కుల కోసం పోరాడారని, 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి, కుల, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, సత్యశోధక్ సమాజ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘాల కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు చొప్పరి అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఉరుమడ్ల శ్రీనివాస్, కోరుట్ల ముదిరాజ్ సంఘం నాయకులు పీసరి అశోక్ కుమార్, తుపాకుల బాజన్న, ఎడ్ల రమేష్, ఉరుమడ్ల చరణ్, అల్వాల శ్రీనివాస్, జంగిలి గంగ నరసయ్య, చొప్పరి లక్ష ్మణ్, వేణు, జంగా రాజేష్, మెట్పల్లి నియోజకవర్గం నాయకులు చేగొండ శ్రీనివాస్, పీసరి అనీల్, జంగిలి గంగ నరసయ్య, , బోయిని నవీన్, పుట్ట శేఖర్, అల్వాల పవన్, కోరుట్ల ముదిరాజ్ సంఘం నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సుదర్శన యాగం

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో లోకకళ్యాణార్థమై జగద్గురు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి ప్రత్యక్ష పర్యవేక్షణలో పట్టణ పురోహితుల పాలెపు జయరాంశర్మ రాము శర్మ వైదిక నిర్వాహణలో సుదర్శన యాగం శనివారం నిర్వహించారు. ముందుగా పుణ్యాహవాచనం, కలశ స్థాపన, రుద్రాభిషేకం గరుడసేవ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోల్కొండ కుమారస్వామి, కటుకం జగదీశ్వర్, భక్తులు పాల్గొన్నారు.



## సర్పంచ్-వార్డు సభ్యుల ఎన్నికల వ్యయ పరిశీలన సమావేశం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిశీలన సమావేశం శనివారం గోవిందారం గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ పాల్గొని అభ్యర్థులకు ఎన్నికల వ్యయానికి సంబంధించిన నియమాలు, ఖర్చుల వివరాల నమోదు విధానం, నివేదికల సమర్పణ ప్రక్రియపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో చేసిన ప్రతి ఖర్చును ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఖచ్చితంగా నమోదు చేసి, నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేందుకు ప్రతి అభ్యర్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ఎన్నికల వ్యయ నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దాసును సన్మానించిన పెరక రైతు సంఘ సభ్యులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలం కేంద్రంలో పురగిరి క్షత్రియ పేర్క రైతు సంఘం ఆధ్వర్యంలో మేడిపల్లి సర్పంచి మకిలి దాసు, ఉప సర్పంచి తోపారపు అర్జున్, సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేశవేని కృష్ణ మేడిపల్లి పురగిరి క్షత్రియ పేరుక సంఘం పెద్దమనుషులు చిపిరిశెట్టి రాజన్న, బొడ్డు రాజేష్, చిపిరిశెట్టి మహేష్,రాజేందర్, మల్లారెడ్డి,తిరుపతి, లింగారెడ్డి మల్లేశం, భూమరాజం యూత్ సభ్యులు పాల్గొనడం

## ఘనంగా నమ్మళ్వార్ పరమపదోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో తిరువాయ్ ముడి సేవా కాలం నమ్మళ్వార్ పరమపదోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భీమండి నర్సింహాచారి మాట్లాడుతూ నమ్మాళ్వార్ పరమ పదోత్సవం గురించి వివరిస్తూ జీవి చనిపోయిన తరువాత అతడు చేసుకున్న పుణ్యాలను బట్టి పైన ఉండే పన్నెండు లోకాలకు వెళుతూ ఉంటాడని, పుణ్యము ఎక్కువగా ఉంటే 12 లోకాలు దాటి విరాజ నదిలో స్నానం చేసి పరమపదానికి వెలుతాడని, అక్కడికి వెళ్లిన తరువాత మళ్లీ జన్మంటూ ఉండదన్నారు. ఈ ఆచార్యులు అనుభవించి రాసినటువంటి నాలుగు వేల శ్లోకాలే నారాయణ దివ్య ప్రబంధము, శ్రీవైష్ణవ దేవాలయాల్లో తప్పని సరిగా ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాన్ని జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ్ కుమార్, పద్మ, ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెదవెల్లి నర్సయ్య, ఆండాల్ గోష్టి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## మేడారం సమ్మక్క సారక్క జాతర అవగాహన ఉద్యోగుల సన్మాన కార్యక్రమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లేశం ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క సారక్క జాతర ను విజయవంతం చేయాలనీ ప్రతి ఒక్కరూ తమరికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని డిపో సూపర్ వైజర్ లు ఉద్యోగులందరికీ అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రమాద రహిత అవార్డు పొందిన కోరుట్ల డిపో డ్రైవర్ ఎస్డి. యూసఫ్ ను శాలువాతో సన్మానం చేసి, అభినందించారు. "శబరిమల యాత్ర "కొరకై రీజినల్ స్థాయి లో 11 డిపో లలో మన కోరుట్ల డిపో నుండి అత్యధికంగా ఐదు(5) బస్సులని బుక్ చేసినందుకు బి. రమేష్, పిఎల్. నారాయణ లను ప్రత్యేకంగా అభినంధించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మనోహర్, ట్రాఫిక్ సూపర్డెంట్ లక్ష ్మయ్య, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ షాధిక్ అలీ, ఆఫీస్ సూపర్డెంట్ గంగారం, ,డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల పాఠశాల లో సావిత్రి బాయి పూలె జయంతి ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు మాట్లాడుతూ వారు ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలని, బ్రిటిష్ పాలన కాలంలో ఉన్న దురాచారాలను అనగా సతీసహగమనం బాల్యవివాహాలు స్త్రీల పట్ల వివక్ష మొదలగు వాటి వల్ల కలత చెందిందన్నారు. సమాజంలో గల మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం పాటుపడిందని, మహిళల కోసం మొదటిసారి పాఠశాలను స్థాపించిందని, స్త్రీల విద్యాభివృద్ధికి పాటుపడిన ఉద్యమకారిణి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, అబ్దుల్ రవూఫ్, సుమలత, సరస్వతి, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కల్లెడ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం రోజున పర్యటించి,ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన కల్లెడ గ్రామ చిన్నారులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడమే కాకుండా, పిల్లలను హాస్టల్లో ఉంచి నాణ్యమైన విద్యనందించేలా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని పిల్లలకు ధైర్యం చెప్పారు అనంతరం,గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని, రాజకీయ జోక్యం లేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు.నిరుపేదలకు పెన్షన్ ఎంత అవసరమో, గృహ నిర్మాణం కూడా అంతే ముఖ్యమని, ఇది వారికి శాశ్వత ఆస్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రచారానికే పరిమితమైందని, ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని విమర్శించారు. కేవలం మూడు లక్షల మంజూరు పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడం గొప్ప విషయమని, అర్హులకు అందరికీ న్యాయం జరిగేలా సాధ్యమైనంతవరకు రాజకీయ జోక్యం లేకుండా అర్హత ప్రాతిపదికన మంజూరు అయ్యేవిధంగా ప్రభుత్వ ,ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్తానని తెలిపారు.ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారులను సత్కరించిన సర్పంచ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త



జానపద పాటల ద్వారా గ్రామ కీర్తిని చాటి నక్క లక్ష్మి ములు, నక్క గంగవ్వలను జాబితాపూర్ గ్రామ సర్పంచ్ పోనిశెట్టి మహేష్ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుతున్న కళాకారులను ప్రోత్సహించడం మన బాధ్యత అని గ్రామీణ ప్రతిభను గుర్తించి,వారిని గౌరవించడం ద్వారా మరిన్ని జానపద కళలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామీణ కళాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్,వార్డు సభ్యులు,గ్రామ నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణానికి చెందిన అరిగేలా అభినవ్ కు గోల్డ్ మెడల్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.



జగిత్యాల పట్టణానికి చెందిన డాక్టర్ అరిగేలా అభినవ్ కు అత్యుత్తమ పరిశోధన పత్రం అవార్డు లభించింది హైదరాబాదులో నిర్వహించిన 22 వ అప్రస్కాన్ 20 25 అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ రీకన్స్ట్రక్టివ్ సర్జన్స్ ఆఫ్ తెలంగాణ అండ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్ఫరెన్స్ లో జగిత్యాలకు చెందిన డాక్టర్ అభినవ్ సమర్పించిన పరిశోధన పత్రానికి గోల్డ్ మెడల్ మరియు నగదు బహుమతి అత్యుత్తమ పరిశోధన పత్రము గా ఎంపికైంది ఈ సందర్భంగా నిర్వాహకులు అభినవ్ ను అభినందించారు కాగా అభినవ్ జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్ కుమారుడు ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది అధ్యాపకులు అభినవ్ ను ప్రొఫెసర్ అశోకుని అభినందించారు

## తుంగూరు ఉపాధ్యాయురాలికి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఘన సన్మానం

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలోని ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో బోధించే ఉపాధ్యాయురాలు రజిత ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ డిఇఒ రాము చేతుల మీదగా అవార్డు స్వీకరించారు. మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం సావిత్రిబాయి జ్యోతిబాపూలే జన్మదిన పురస్కరించుకొని శనివారం రోజున కలెక్టరేట్ లో జిల్లాలోని వివిధ పాఠశాలకు చెందిన మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేశారు. అందులో భాగంగా తుంగూరు గ్రామానికి చెందిన రజిత ను ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఘనంగా సన్మానించి డివో రాము చేత మీదగా అవార్డు ప్రధానం చేసినట్టు ప్రధానోపాధ్యాయురాలు హేమలత తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన ఉపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారి మహిళ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని మహిళ ఉపాధ్యాయులను కూడా ప్రోత్సహించడానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్, రాము, కలెక్టర్ సత్య ప్రసాద్ లకు ధన్యవాదములు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన రజిత ను బీర్పూర్ ఎంఈవో తిరుప నాగభూషణం, తుంగూరు కాంప్లెక్స్ ప్రాథమిక ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, మరియు ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు హేమలత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తుంగూరు గ్రామ ప్రజలు యువకులు ఉపాధ్యాయురాలిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 2027 గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్!!**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అల్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు గోదావరి పుష్కరాల ప్రణాళికపై [illegible] సమీక్షి ంచిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వయోవృద్ధులు, వికలాంగులు, మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌జూలై 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షి ణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ మరియు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పుష్కరాలకు మరో ఏడాదిన్నర సమయం ఉన్నందున ధర్మపురి పట్టణాన్ని ఆధ్యాత్మిక పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని పుష్కరాలపై కలిసి చేపట్టిన ప్రాథమిక సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 2027లో జూలై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.పుష్కర ఘాట్లకు వచ్చే వారికి ఎలాంటి అవాంతరాలు లేకుండా లింకు రోడ్లు, మరియు ఇతర వసతులు శాశ్వతంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు ఈరోజు జరిగిన మొదటి సారిగా సమీక్షి ంచిన అంశాలను ఆయా శాఖ అధికారులు అనుసరించి మరో సమీక్ష వరకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు.పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ , ఆర్డీవో మధుసూదన్,శిక్షణ డిప్యూటీ కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి

**ఆమె జీవితం మహిళల హక్కుల కోసం పోరాటం**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మీ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు.కలెక్టరేట్లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లాలోని ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను అభినందించారు.సావిత్రిబాయి పూలే 1831లో మహారాష్ట్రలోని నైగావ్లో జన్మించి, తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బాలికల విద్య కోసం సామాజిక అడ్డంకులను అధిగమిస్తూ పోరాడిన మహనీయురాలని తెలిపారు. ఆమె జీవితం మహిళా హక్కులు, దళిత సాధికారత మరియు సామాజిక న్యాయం కోసం సాగిన ఉద్యమానికి ప్రతీకగా నిలిచిందన్నారు.ప్రపంచ దేశాల మన్ననలు పొందిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీ, మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమారి, బీజేపీ నాయకురాలు సుష్మా స్వరాజ్ వంటి మహిళా నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని మహిళలకు సూచించారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు.అవార్డులు పొందిన మహిళా ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేస్తూ, మరింత ఉత్సాహంతో విద్యారంగంలో సేవలు అందించాలని కోరారు.అనంతరం జిల్లాలోని 20 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి. రాజ గౌడ్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి రాముతో పాటు ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ అండ

**అనారోగ్యంతో బాధపడుతున్న మల్యాల రాజును పరామర్శించి ఆర్థిక సహాయం**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మల్యాల రాజు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు కూడా డబ్బులు లేని పరిస్థితిలో ఉన్నాడని తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ స్పందించింది. గౌరవ చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. శ్రీ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కొడిమ్యాల వాస్తవ్యులు చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆసుపత్రిలో మల్యాల రాజును పరామర్శించి ఆయనకు రూ.5,000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొత్తూరి మహేష్ గారు మాట్లాడుతూ నిరుపేదల కష్టాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే గారి సహకారంతో మల్యాల రాజు కుటుంబానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొద్దు గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు వృత్తి పరంగా అభివృద్ధి సాధించాలి

### సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావ్.



**మెట్ పల్లి కల్చరల్, ప్రభాత వార్త:** నూతన సంవత్సరం సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు ని శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈకొత్త సంవత్సరంలో న్యాయవాదులు అందరూ బాగుండాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యక్తిగత మరియు వృత్తిగత జీవితంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం బార్ అసోసియేషన్ గదిలో సావిత్రి భాయి ఫులే జయంతి సందర్భంగా ఆమె ఫోటోకి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, సోమ భూమేశ్వర్, మగ్గిడి వెంకట నర్సయ్య, గంద్ర ప్రవీణ్ రావు, గడ్డం శంకర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, ఒజ్జెల శ్రీనివాస్, ఓగులపు శేఖర్, బక్కూరి రమేష్, కాజీపేట స్రవంతి, ఆకుల మానస, పడిగేల శ్రీనివాస్, గజేల్లి రామ్ దాస్, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగన్, మ్యాన నరహరి, సూర్యనారాయణ, మగ్గిడి నర్సయ్య, మగ్గిడి హరిభూషన్, గురిజెల గోపి, గజభీంకర్ వెంకటేష్, గుమ్మడి రాజేశ్వర్, సామ అనిరుద్, కోల అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుదాం

### టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్.



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ సత్తా చాటాలని టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని కొమిరెడ్డి రాములు నివాస పార్టీ కార్యాలయంలో శనివారం స్థానిక పార్టీ ప్రతినిధుల,కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దశాబ్ద కాలంగా ధ్వంసమైన మున్సిపల్ పాలన వ్యవస్థను పునర్నిర్మించడానికి పార్టీ శ్రేణులు నడ్ను బిగించాలని కోరారు.అదే సమయంలో.. సుదీర్ఘకాలంగా పార్టీ జెండా మోసిన కార్యకర్తలను విస్మరిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయని, దీనిపై ఇదివరకే టీపీసీసీ చీఫ్ తో సహా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ఇప్పటికైనా కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించాలని, మున్సిపల్ ఎన్నికలలో బరిలో నిలిచే పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు,మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్ ఆధ్వర్యంలో మెట్పల్లి,కోరుట్ల మున్సిపల్ పట్టణాలలో గెలుపు గుర్రాల కై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తూ,సమన్వయంతో ముందుకు సాగుదామని పేర్కొన్నారు.కోరుట్ల ,మెట్పల్లి మున్సిపల్ లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దామని అన్నారు.అనంతరం స్థానిక పార్టీ సీనియర్ నాయకులు హనుమండ్ల యాదవ్ మాట్లాడుతూ..అంతర్గతంగా ఉన్న విభేదాలను పక్కనపెట్టి నేతలు కలిసికట్టుగా పనిచేయాలని,గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ ఫలితాలు సాధించిందని,రానున్న మున్సిపల్,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో సైతం ఇదే జోష్ కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు అక్తర్ జానీ,ఎండి రైసోద్దిన్, న్యాయవాదులు రాపల్లి శివ, సురభి అశోక్,ఎలుముల రాంబాబు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్,బర్ల వంశీ, అల్లూరి గంగారెడ్డి,స్థానిక ఏఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్,పల్లికొండ ప్రవీణ్, గోనె ప్రసాద్,దోనోజు వెంకటేష్,సత్యనారాయణ రెడ్డి, ఎంఏ బేగ్,చిదుకు కృష్ణ, లక్ష్మణ్,నరేష్ మారంపల్లి శంకర్, పొన్నాల ఎల్లేష్, కాజా అజీమ్, కడకుంట్ల గంగాధర్,కటకం చంద్ర శేఖర్, డబ్బా ఉప సర్పంచ్ మహేష్,మాజీ సర్పంచ్ బత్తుల ప్రసాద్ ,బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సావిత్రీ పూలే ఫోటో కి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ... సావిత్రిబాయి చేసిన సేవలను మరవలేని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీ భాయి ఫూలే జయంతి వేడుకలు

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రోజున సావిత్రీ భాయి ఫూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సావిత్రీ భాయి ఫూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘ సంస్కరణ కోసం ఆమె చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య, వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, సిబ్బంది రాజేందర్, మనోజ్ కుమార్, అంజయ్య, శ్రీకాంత్, దశరథం, లక్మినారాయణ, శ్రీనివాస్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ సిబ్బంది సేవా భావంతో పని చేయాలి

### మేడారం జాతర సమీక్షలో ఆర్ఎం బి. రాజు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మేడారం జాతరలో ఆర్టీసీ సిబ్బంది డ్రైవర్లు సేవా భావంతో పనిచేయాలని కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి రాజు పేర్కొన్నారు.శనివారం మెట్పల్లి డిపోలో మేడారం జాతర సమీక్షలో పాల్గొన్నారు.ఈ సమీక్షలో మేడారం జాతరకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించారు జాతర కు విధులలో పాల్గొనే సిబ్బందికి కావలసిన ఏర్పాట్లు వారికి కల్పించే సౌకర్యాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా ఆర్టీసీ బస్సులు అన్ని ఒకే లైన్లో వెళ్లడం ఎంతో ముఖ్యమని డ్రైవర్లకు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ లు భూపతిరెడ్డి, మల్లేశం, డిపో మేనేజర్ మామిడాల సరస్వతి, మెకానికల్ ట్రాఫిక్ సూపర్వైజర్లు కండక్టర్లు డ్రైవర్లు సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## బిజెపి నుంచి కోరుట్ల రాజు సస్పెండ్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

మెట్ పల్లి పట్టణానికి చెందిన కోరుట్ల రాజ్ కుమార్ బిజెపి పార్టీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేస్తూ పార్టీ నుండి తొలగిస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు రాజ్ కుమార్ ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. రాజ్ కుమార్ వ్యక్తిగతంగా జరిగిన వ్యవహారంపై బీజేపీ పార్టీకి నాయకులకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఇకనుండి ఆయనకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. అలాంటివారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యుడు బెజ్జారపు కొండ స్వామి పెళ్లిరోజు సందర్భంగా పేదలకు, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక వెంకటేశ్వర ఆలయం ఎదుట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, క్లబ్ సెకండ్ డిస్టిక్ వైస్ గవర్నర్ గుంటుక ప్రకాష్, మహాజన్ నర్సింలు, పోహార్ తుకారాం, దొంతుల ఆంజనేయులు, దొంతుల పవన్, క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

## వైద్యాధికారిగా నరేందర్

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండల వైద్య అధికారిగా డాక్టర్ నరేందర్ శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు. కాగా గతంలో నరేందర్ భార్య వనజ ఇదే ప్రాథమిక కేంద్రంలో వైద్యురాలిగా పనిచేశారు. ఇప్పుడు వైద్య అధికారిగా డాక్టర్ నరేందర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. దీంతో సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా సాగర్



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన రెబ్బస్ సాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో 17 మంది ఉపసర్పంచ్ ఉండగా 12 మంది ఉపసర్పంచులు సాగర్ కు మద్దతు తెలిపినట్లు సాగరు తెలిపారు. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

## ఇబ్రహీంపట్నం సర్పంచ్‌కు సన్మానం



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** ఇటీవల నూతనంగా గెలిచిన ఇబ్ర హీంపట్నం సర్పంచ్ బద్దం గోపిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల శంకర్ శనివారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ నెమురి లత సత్యనారాయణ,చిన్నారెడ్డి, నరేష్, బొమ్మెల సంజయ్ పాల్గొన్నారు.




## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సమాజంలో విద్య ప్రాముఖ్యతో పాఠశాలలను స్థాపించి మహిళలకు విద్యను బోధించిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. సావిత్రిబాయి విగ్రహానికి డిసిసి చైర్మన్ సంగీతం శ్రీనివాస్ పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి చైర్మన్ మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపేందుకు అవగాహన కల్పిస్తూ,స తీసహగమనమును దురాచారాన్ని పారదోలెందుకు కృషి చేశారన్నారు. అనగారిన వర్గాలకు చదువు ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యాబోధన



చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు .ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము, సీనియర్ పాత్రికేయులు కరునాల భద్రాచలం, నాయకులు రాగుల రాములు, పర్శ హనుమండ్లు, మేకల కమలాకర్, ఆకునూరి బాలరాజు రెడ్డిమల్ల భాను, ఆకేణి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య అవగాహన కల్పించాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

: జిల్లాలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ టీబీ, కుష్టు వ్యాప్తితో కలిగే ఇబ్బందులు , ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు, టీబీ, కుష్టు తదితర కేసులపై క్షుణ్ణంగా చర్చించారు. జిల్లాలో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి,వారికి ఎలాంటి వైద్య సేవలు, మందులు



అందిస్తున్నారో ఆరా తీశారు. టీబీ, కుష్టు నిర్ధారణకు కావాల్సిన కిట్లు, మందుల పై ఆరా తీశారు.జిల్లాలో ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, క్యాన్సర్ పరీక్షలు చేసి తదుపరి చికిత్స అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి డీసీహెచ్ఎస్ రవీందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఆధ్యాత్మికతకు నిలయం

**..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

స్వయంభూ లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయం ఆధ్యాత్మికతకు నిలయమని నమలికొండ రమణాచార్యులు అన్నారు.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ ్మ నరసింహ స్వామి గుట్ట వద్ద కొత్తగా ఎన్నికైన నరసింహస్వామి నూతన కమిటీని నమలికొండ రమణాచార్యులు ప్రమాణ స్వీకారం చేయించారు.నరసింహస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా బండి చైతన్య గౌడ్,ఉపాధ్యక్షులుగా ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,కోడం రమేష్,బత్తిని మల్లేశం,సామల గణేష్, సామల రమేష్,ప్రధాన కార్యదర్శి గా రాపెల్లి ఆనందం,కోశాధికారులుగా సుద్దాల కరుణాకర్, ఆసాని లక్ష్మారెడ్డి,సంయుక్త కార్యదర్శిగా మచ్చ విజయ్,క్యారం జగత్,సాంస్కృతిక కార్యదర్శులుగా పడిగల రాజు,జూకంటి శివశంకర్,ప్రచార కార్యదర్శులుగాచెన్నమనేని ప్రశాంత్, ఎడమల శ్రీధర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా ఎడమల బాల్ రెడ్డి,రంగు అంజయ్య,కొండన్నపేట ఆంజనేయులు,జిందం సంతోష్,దొందడి రమేష్,విశ్వనాథుల రమేష్,పరికిపండ్ల రమేష్ లు ప్రమాణ స్వీకారం చేసి,పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ శ్రీ



నమలికొండ రమణాచార్యులు,సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం లు మాట్లాడుతూ స్వయంభు వెలసిన లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయానికి ఎంతో ప్రత్యేకత ఉందని అన్నారు.యాదగిరిగుట్ట తరహాలో ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.భక్తుల నిత్య పూజలతో ఆలయం కిటకిటలాడుతుందన్నారు. కొత్తగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని,ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని వారు అన్నారు. అనంతరం కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి ప్రముఖ అడ్వకేట్ మహేష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగురుల కరుణాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,తదితర నాయకులు పూలమాలలు వేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోరా లక్ష్మీ ్మ రాజం,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,నాయకులు వైద్య శివప్రసాద్,పూర్మని రామ్ లింగారెడ్డి,లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,వార్డ్ మెంబర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్.ఐ.ఆర్ 2002 తో ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

:ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబితా ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఎస్.ఐ.ఆర్ ఓటర్ల జాబితా 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్రం ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు కేవలం 41 శాతం మాత్రమే చేసిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70!! మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియలు బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ , డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బూత్ స్థాయి అధికారి రోజుకు 30 ఎంట్రీలు టార్గెట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 తో లింకేజీ ప్రక్రియ, అదే విధంగా 2002 ఓట్లతో కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ పూర్తయి అధికారులు వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు.

## ప్రమాదాల నివారణకు రోడ్డు నియమాలు తప్పనిసరి

**ప్రభాతవార్త, ప్రభాతవార్త**

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ పేర్కొన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలతో పాటు జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.ద్విచక్ర వాహనాలను నడిపేవారు హెల్మెట్ ధరించాలని,కార్ల వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్ లో వెళ్లకూడదన్నారు. జీవితం అమూల్యమైనదని అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు.మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయిన వారు అనేకమంది ఉన్నారని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని,18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన అనంతరమే తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వాలన్నారు.అధిక వేగం ప్రమాదానికి సూచిక అన్నారు.జిల్లా పరిషత్ పాఠశాల నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.. కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్,సర్పంచ్ మామిడి రాజు,మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,ప్రధానోపాధ్యాయిని ప్రేమలత,మోటార్ వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయ తనిఖీ అధికారులు రజిని, పృథ్వీరాజ్ వర్మలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**గంభీరావుపేట,ప్రభాతవార్త:**



పెన్నుతో పోరాడిన తొలి విప్లవకారిని సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు, జాతీయ మాలల ఐక్యవేదిక, మండల పరిధిలోని కోళ్ల మద్ది, దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు పలు గ్రామాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మొట్టమొదటి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అందించిన సేవలను కొనియాడారు. ఆమె ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో కోళ్ల మద్ది సర్పంచ్ ఎడబోయిన దిలీప్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ, దమ్మన్నపేట జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ జాతీయ మహిళల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం లతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు స్వచ్ఛంద సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రి బాపూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. సావిత్రి బాయ్ పులే 195 వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కేక్ కట్ చేశారు .ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ భారతీయ సమాజంలో అట్టడుగు వర్గాల జీవితాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె మొదటి మహిళా సంఘసంస్కర్తనే గాక సమాజం కొరకు జీవించి సమాజం కొరకు మరణించిన అసలు సిసలైన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు.

## చిన్నారులు కళ్ళు తెరవగానే కళ్ళు మూసిన కన్నతల్లి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

నవ మాసాలు మోసి పురిటి నొప్పులతో ప్రసవ వేదన మరువక ముందే ఇద్దరి కవలలకు జన్మనిచ్చిన తల్లికి అప్పుడే నూరేళ్లు నిండాయి. పది రోజులు తిరక్క ముందే తల్లి కానరాని లోకాలకు వెళ్లిపోయి తల్లి లేని పసి కవలల హృదయ విదార సంఘటన శనివారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన రొడ్డ సౌజన్య అలియాస్ (తమ్మనవేణి సౌజన్య ) (23) తమ్మనవేణి భానుచందర్ లు ప్రేమించుకుని రెండేళ్ల క్రితం పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు. సౌజన్యకు గత నెల 24 న సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 8:52 నిముషాలకు మొదటి పాప, 8:55 నిముషాలకు రెండవ పాప జన్మించారు. తదనంతరం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సౌజన్యకు రక్తం తక్కువగా ఉందని కరీంనగర్ లోని పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో హుటాహుటిన కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అదేరోజు సాయంత్రం ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. పది రోజుల చికిత్స అనంతరం శనివారం తెల్లవారుజామున 2:30 గంటలకు సౌజన్య మరణించినట్లు ప్రతిమ ఆస్పత్రి వైద్యులు వెల్లడించినట్టు బంధువులు తెలిపారు. ఆరోగ్యవంతమైన ఇద్దరు కవలలకు జన్మనిచ్చిన తల్లి మృతి చెందడం కుటుంబీకులు జీర్ణించుకోలేకపోతున్నారు. పసి కవలలు ఎదుట తల్లి కళ్ళు మూయడం కవలలను ఎత్తుకున్న బంధువులు కన్నీట పర్వతమయ్యారు.

# జనసేన ప్రజాప్రతినిధులకు అభినందనలు

## జనసేన కార్యకర్తలకు దిశ నిర్దేశం

## జనసేన బలోపేటానికి కార్యకర్తలు కృషి చేయాలి

## ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు తీవ్ర కృషి చేయాలి ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకుని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓ పొగార్డెన్ లో జనసేన ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జనసేన కార్యకర్త తలు తెలంగాణలో పార్టీ బలవటానికి చేయాలని అందరూ కలిసికట్టుగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ అభివృద్ధి లక్ష ్యంగా కృతనిచ్చేయంతో ఉండాలని పేర్కొన్నారు. తెలంగాణలో గెలిచిన సర్పంచ్లు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి గెలిచిన వారిని అభినందించారు.

## పి ఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసిన ప్రధానోపాధ్యా యులు

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎం.పీ.పీఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం గారి ఆధ్వర్యంలో ఈరోజు భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయులు జూపక సుదర్శన్ తెలిపారు. మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన చేశారు, ఆనాటి కాలం లో బాలికలు, మహిళలకు అక్షరాస్యత నేర్పించిన మహిళా అని ఉపాధ్యాయురాలని మొట్టమొదటిసారిగా మహారాష్ట్ర పూణేలో 1848 సంవత్సరంలో పాఠశాలను ప్రారంభించారని తెలిపారు., సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేశారు అని వివరించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి ప్రోత్సహించి అభినందించారు .ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావతు స్వరూప, కందుకూరి లలిత, గంగిపల్లి మోనిక పాల్గొన్నారు.

## భూతగాదాలతో ఇరువర్గాల మధ్య ఘర్షణ పలువురికి గాయాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో శనివారం భూవివాదం చిలికి చిలికి గాలివానలా మారింది. రెండు వర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ చివరకు భౌతిక దాడులకు దారితీసింది.ఈ ఘటనలో ఇరు వర్గాలకు చెందిన పలువురు తీవ్రంగా గాయపడ్డారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఒక భూమికి సంబంధించి గత ఐదు సంవత్సరాలుగా రెండు వర్గాల మధ్య వివాదం నడుస్తోంది ఈ విషయమై గతంలోనే పలుమార్లు పంచాయతీలు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు.ఈ క్రమంలోనే శనివారం మరోసారి మాటామాటా పెరగడంతో ఇరు వర్గాల వారు ఒకరిపై ఒకరు భౌతికంగా దాడులు చేసుకోగా ఒక మహిళ పరిస్థితి విషమంగా మారడంతో చికిత్స నిమిత్తం స్థానిక ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం.ఈ దాడితో గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళలు విద్య,రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలి

### మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో మహిళలకు ఘన సత్కారం

రాయికల్ ప్రభాతవార్త:



మహిళలు విద్య, రాజకీయ సామాజిక సేవా రంగాల్లో రాణించాలని రామాజిపేట మాజీ సర్పంచ్, రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి అన్నారు. మండలం లోని రామాజిపేట గ్రామ రామాలయ కళ్యాణ మండపం లో మాజీ సర్పంచ్ వాసరి రవి ఆధ్వర్యంలో గ్రామం లో నూతనంగా ఎన్నికైన మహిళ వార్డు సభ్యులను,ఐకేపీ మహిళ సంఘ ప్రతినిధులను,సి.ఎ లను,ఎ.ఎన్.ఎమ్,ఆశ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గ్రామ స్థాయిలో ప్రజలకు విశిష్ట సేవలు అందించడం శుభపరిణామం అని,ప్రతి ఒక్క మహిళ తమ పిల్లలను విద్య,సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించే విధంగా తీర్చి దిద్దాలని,సావిత్రి బాయి పూలే,ఝున్సీ రాణి లాంటి స్త్రీ మూర్తులను ఆదర్శ వంతంగా తీసుకోవాలని అన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం దక్కినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు. అనంతరం మహిళా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,వార్డు సభ్యులు ఇద్దం మమత తిరుపతి రెడ్డి,మర్రి కళ్యాణి తిరుపతి యాదవ్,జల, ఎ.ఎన్.ఏం జలజ, ఆశ కార్యకర్తలు నాగిరెడ్డి లత, సూర మమత,పడిగెలా లావణ్య,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు, గ్రామ నాయకులు దుగ్యాల లక్ష్మీ ్మపతి రావు,బేతి వంశీ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి,విజయ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోర పెల్లి గ్రామం అంగన్వాడి కేంద్రం లో సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన,కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు.అనంతరం ఏడు నెలల నుండి మూడు సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టి కాహారం బాలామృతం, గ్రుడ్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్,ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం,సూపర్వైజర్ లావణ్య , ఎంఎల్ హెచ్ పి అనూష ,ఏఎన్ఎం శ్రీశైల,శిరీష అంగన్వాడీ టీచర్లు సంకోజి పద్మారాణి జమున ,శైలజ,ఆశా కార్యకర్తలు సత్యవాణి,రేవతి,పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## మహిళా విద్యాప్రదాత సావిత్రీబాయి పూలే..

### టీ బీసీ,పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్ల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మహిళా విముక్తిని కలంతో ప్రశ్నించిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని టీ బీసీ జేఏసీ,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ సమావేశ మందిరం లో సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే 195 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు మహిళా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు హరి అశోక్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంతరెడ్డి,టీ బీసీ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, వివిధ సంఘాల ప్రతినిధులు విశ్వనాథము,అశోక్ రావు,ఎండి.యాకూబ్,ప్రకాశ్ రావు,సంజీవ రావు,సింహారాజు బుచ్చిబాబు,ఎమ్.డి ఎక్బాల్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి.

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రజా తహశీల్దార్ గా రాజమనోహర్ రెడ్డి పేరొందారని టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ సమావేశ మందిరంలో 2025 డిసెంబర్ 31 న జన్నారం లో తహశీల్దార్ గా రిటైర్ అయిన జగిత్యాల నివాసి రాజ మనోహర్ రెడ్డిని టీ పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా సంఘాలు ఆత్మీయ సన్మాన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్,రూరల్ తహశీల్దార్ వరందన్ లు మాట్లాడుతూ రాజ్ మనోహర్ రెడ్డి తన పదవీకాలంలో ప్రజలకు సత్వర సేవలు అందించి ఉన్నతాధికారుల అభినందనలు పొందారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,డిప్యూటీ తహశీల్దార్ అరుణ్ కుమార్,ఎమ్.డి.యాకూబ్,అశోక్ రావు,ప్రకాష్ రావు,ఎమ్.డి.ఎక్బాల్, నాయిని సంజీవ్ రావు,సింగం గంగాధర్,వేముల దేవరాజం, ప్రసాద్ ,బుచ్చిబాబు,బాలయ్య, గంగారామ్, శ్రీమంజరి, సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పత్తెం వసంతకు ఉమెన్ టీచర్ అవార్డు ప్రదానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ తిమ్మాపూర్ కేజీబీవీకి చెందిన తెలుగు ఉపాధ్యాయురాలు, ప్రముఖ కవయిత్రి పత్తెం వసంత సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి బెస్ట్ ఉమెన్ టీచర్ అవార్డు 2026 ను శనివారం అందుకున్నారు. సావిత్రిబాయి పూలే ఫౌండేషన్, సావిత్రిబాయి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ రాష్ట్రస్థాయి అవార్డును వసంతకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీలు ఆర్ కృష్ణయ్య, ఈటెల రాజేందర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, మణిమంజరి సాగర్, తెలంగాణ ప్రభుత్వ బీసీ కమీషన్ సభ్యురాలు బాలలక్ష్మి     మ్మ, బీసీ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొని వసంతకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే బెస్ట్ ఉమెన్ టీచర్ అవార్డును అందుకున్న వసంతకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# కరీంనగర్ వార్త

## తెలంగాణ షార్ట్ ఫిల్మ్ మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీ లు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ గల శ్రీ చైతన్య కళాశాల ప్రాంగణంలో శనివారం తెలంగాణ షార్ట్ ఫిల్మ్ మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఉమ్మడి కరీంనగర్ జిల్లా) 5వ వార్షి కోత్సవ సంబరాల్లో భాగంగా కీర్తిశేషులు కాసర్ల భూలక్ష్మి     మ్మహన్మంతు దంపతుల స్మారకార్థం కళా కారులకు వివిధ క్రీడా పోటీలు,క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను హనుమంతు కుమారులైన కాసర్ల విజయకుమార్,కాసర్ల శ్రవణ్ కుమార్ లు హాజరై ఘనంగాప్రారంభించారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందని అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం కరీంనగర్ కళాభారతిలో చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి టీఎస్ఎఫ్ఎం డబ్ల్యూఏ గౌరవ అధ్యక్షులు అసంపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు సీతామాలక్ష్మి     మ్మ,ప్రధాన కార్య దర్శి గణేష్ నడి మెట్ల,ఉపాధ్యక్షులు లోకిని కుమార్,సదన్ యాదవ్ యాదవ్, సుధీర్, అనితరాజ్, వాయు కుమార్,కార్యవర్గ సభ్యులు షేక్ బాబా, మహమ్మద్ షకీల్ కనకా రెడ్డి, రాజకుమార్, బాబుసింగ్,ప్రభు తిప్పర్తి,గద్దె ఉదయకుమార్, కలర్ సత్తన్న,స్వప్న,స్రవంతి,లావణ్య,లక్ష్మి     మ్మ లతో పాటు కళాకారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లంపల్లి గ్రామం లో..... సావిత్రి భాయ్ పూలే 195వ జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

అక్షరాలకు పురుడు పోసిన పంతులమ్మ, ఎడారిలో విద్యా కుసుమాలు పండించిన సావిత్రమ్మ, నిరంతర సేవలో అసువులు బాసిన అమరజీవి మాత సావిత్రీ బాయి పూలే జయహో తల్లీ జయహో అంటూ నినదించారు. సావిత్రి బాయి జన్మదిన శుభాకాంక్షలతోసామాజిక ఉద్యమకారిణి సావిత్రి భాయ్ పూలే యొక్క 195వ జయంతిని చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో వారి యొక్క విగ్రహాల వద్ద అంగరంగా వైభవంగా గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కొండాపూర్ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ లు హాజరై సావిత్రి భాయ్ పూలే యొక్క ప్రాముఖ్యతను వివరించి, పూల మాలలు వేసి వారి యొక్క జయంతి శుభాకాంక్షలు తెలుపటం జరిగింది. అదే విధంగా ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కానవేణి జితేందర్, వార్డు సభ్యులు సుధగోని రమాదేవి, కానవేణి రజిని కాంత్, కొత్త మధు, కోల రజిత, కోల స్వరూప, కోల సురేష్,పంచాయితీ కార్యదర్శి బి జ్యోతి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కానవేణి శివకుమార్ తదితరులు సావిత్రి భాయ్ పూలే యొక్క ఆశయాలను కొనసాగించాలి అని వారికి పూల మాలలు వేసి వారి జయంతి శుభాకాంక్షలు గ్రామ ప్రజలకు తెలియజేశారు.



## మండల వ్యాప్తంగా అలరించిన ముగ్గుల పోటీలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండల వ్యాప్తంగా పదిహేడు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం రోజున మహిళలకు గ్రామ స్థాయి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో గెలుపొందిన విజేతలు తిరిగి ఈ నెల 6 వ తేదీన జరిగే మండల స్థాయి ముగ్గుల పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ చూపిన వారిని సెలక్ట్ చేయడం జరుగుతుంది. తొలి రోజు పోటీలో భాగంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. పై ముగ్గుల పోటీలలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, పాలక వర్గం, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, మహిళా సంఘాలు ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మహిళలు చైతన్యవంతం..

### లింగాపూర్ సర్పంచ్ మోటం సమ్మవ్వ..

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త:

మహిళలు చైతన్యవంతం కావాలంటే చదువు ఒక్కటే ఆయుధమని, ప్రతి మహిళ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని లింగాపూర్ సర్పంచ్ మోటం సమ్మక్క సమ్మయ్య అన్నారు. శనివారం మండలంలోని లింగాపూర్ గ్రామా ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సమ్మవ్వ సమ్మయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సమ్మవ్వ సమయ్య మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని , ఆనాటి సమాజానికి చేసిన సేవను ,స్త్రీ విద్య కోసం ఆమె పడిన కష్టాన్ని కొనియాడారు. నేటి తరం విద్యార్థులు సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకొని, ఉత్తమంగా ,ఉన్నతమైన విలువలతో జీవించాలన్నారు . గ్రామ సర్పంచ్ సమ్మక్క, మహిళా ఉపాధ్యాయురాలు మాధవి , అంగన్వాడి టీచర్ రేణుక కు పాఠశాల ఆధ్వర్యంలో సన్మానం చేపట్టారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసజియ్యం, గ్రామ ఉప సర్పంచ్ తాళ్ల వెంకటేశం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జోసెఫ్ ,మాధవి ,మహిపాల్ రెడ్డి. గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగా హలీమా

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని ఘన్ముకుల ఆదర్శ పాఠశాల గణిత పీజీటి ఉపాధ్యాయురాలు హలీమా జిల్లా ఉత్తమ మహిళ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశ్విని తనూజ వాఖడే చేతుల మీదుగా ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా హలీమా మాట్లాడుతూ దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే తనకు ఆదర్శం అని ఆమె అన్నారు. ఆమె ఎంపిక పట్ల మండల విద్యాధికారి శోభారాణి, ప్రిన్సిపాల్ మొయిజ్ బేగ్ మిర్జా, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.




## సర్పంచ్ లు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

### ఎంపిడిఓ సురేష్.

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఎంపిడిఓ సురేష్ అన్నారు.పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన సర్పంచ్ లకు ఎంపిడిఓ సురేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చేయడం జరిగింది.ఈసందర్భంగా ఎంపిడిఓ సురేష్ సర్పంచ్ లను ఉద్దేశించి మాట్లాడుతూ..గ్రామాల్లో పారిశుధ్యం పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ఈకార్యక్రమలో మండల పంచాయితీ అధికారి మహేశ్వర్ రెడ్డి,సూపరింటెండెంట్ నరసింహా రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కొండస్వామి గిరి ప్రదక్షి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కొండస్వామి ఆలయంలో గిరి ప్రదక్షి     ణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు.పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,గోవిందా.. అనే నామస్మరణతో పాటు భజనలు, కీర్తనలు చేస్తూ కొండస్వామి గిరి చుట్టూ ప్రదక్షి     ణలు చేశారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయగా గిరి ప్రదక్షి     ణ కార్యక్రమం ప్రశాంతంగా,శాంతియుతంగా ముగిసినట్లు ఆలయ కమిటీ తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్,ఆలయ కమిటీ



# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

## -- ఎంవిఐ కంచి వేణు

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హుజూరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. శనివారం రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని హుజూరాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రమాదము కుటుంబములలో తీవ్ర విషాదాన్ని కలుగజేస్తుందని అన్నారు. మంచిగా జీవనం సాగించే కుటుంబం రోడ్డు పాలు అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. కొన్నిసార్లు మనము ఎంత జాగ్రత్తగా ఉన్నా ఎదురుగా వచ్చే వాహనముల వలన ప్రమాదములు సంభవిస్తాయన్నారు. అటువంటి సమయంలో కూడా జాగ్రత్తగా తప్పించుకునంతా అప్రమత్తత కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనం నడుపు వారు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలన్నారు. శరీరములో మెదడు అత్యంత ముఖ్యమైనదని, హెల్మెట్ ధరించడం వలన తల భాగము సురక్షితముగా ఉంటుందన్నారు. తలకు గాయం అవడం వలన చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. తల భాగం సురక్షితముగా ఉండడం వలన తక్కువ నష్టం జరుగుతుందని, అందుకే యువత హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను పాటించాలన్నారు. రోడ్డు పక్కన ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్, గుర్తులను గమనించాలన్నారు. కార్లలో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, వాహనము నడుపు వారు మద్యమును సేవించవద్దని అన్నారు. డ్రైవర్లకు తగినంత విశ్రాంతి అవసరం అని, వాహనమునకు సంబంధించిన అన్ని ప్రమాణ పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. ఇన్సూరెన్స్ తగిన సమయంలో చెల్లించి ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ పొందాలని, పొల్యూషన్ సర్టిఫికెట్ ఉండాలని అన్నారు. ఏ సర్టిఫికెట్ లేకపోయినా కూడా అపరాధ రుసుము చెల్లించవలసి వస్తుందని అన్నారు. కళాశాల విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్టర్ డాక్టర్. వి. రాజేశ్వర రావు, రవాణా శాఖ ఉద్యోగులు కత్తులు నాగరాజు, సురేష్, ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జ్ పెంచాల శ్రీనివాస్, సహాయకుడు గణేష్ పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా వీణవంకలో ఏసిపి మాధవి మెరుపు తనిఖీలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టడమే లక్ష్యంగా హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టారు. శనివారం పోతిరెడ్డిపల్లి, కొండపాక, చల్లూరు, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లోని ఇసుక క్వారీలను ఆమె స్వయంగా పరిశీలించారు.





రహదారుల పై వెళ్తున్న నాలుగు ఇసుక లారీలను ఆపి, అనుమతి పత్రాలు (వే బిల్లులు), రవాణా చలానాలు, లోడ్ పరిమితిని నిశితంగా తనిఖీ చేశారు. నిర్ణీత పరిమితికి మించి ఇసుకను తరలించినా, సరైన పత్రాలు లేకపోయినా కఠిన చర్యలు తప్పవని వాహనదారులను, క్వారీ నిర్వాహకులను హెచ్చరించారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు రెడ్డిపల్లి, చల్లూరు, కోరపల్లి, నాగారం ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఏసిపి తెలిపారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని ఏసిపి వాసంశెట్టి మాధవి తెలిపారు. ఈ తనిఖీల్లో ఏసిపితో పాటు జమ్మికుంట సిఐ రామకృష్ణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# టిబి వ్యాధి నిర్మూలనకు సహకరించండి

## -- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

**కమలాపూర్, ప్రభాత వార్త:**

టిబి వ్యాధి నిర్మూలనకు సహకరించండి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భీంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని కన్నూర్ గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే మిషన్ తో స్క్రీనింగ్, ఎక్స్ రే పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిబి వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా దేశవ్యాప్తంగా జూన్ రెండవ తేది నుంచి ఇంటెన్సిఫైడ్ టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఇటీవల భారత ప్రభుత్వం వారు పోర్టబుల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ జిల్లాకు అందించడం జరగగా పిహెచ్సిల వారీగా షెడ్యూల్ తయారు చేసి అక్కడే ఎక్స్ రే తీయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే శనివారం కన్నూరులో 84 ఎక్స్ రే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డయాబెటిస్, బిపి, 60 సంవత్సరాలు పైబడినవారు, టిబి వ్యాధి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తయిన వారు, టిబి కాంటాక్ట్స్, టిబి వ్యాధి లక్షణాలు కనిపించినటువంటి వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అదే విధంగా గ్రామంలోకి 108 వాహనం రావడం గమనించి కారణం తెలుసుకొని హైపోగ్లసీమియాతో బాధపడుతున్నటువంటి లింగంపల్లి వరలక్ష్మిని పరిశీలించి 108 వాహనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ కు తరలించారు. కమలాపూర్ మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం శనిగరాన్ని కూడా సందర్శించి, అందించినటువంటి సేవలను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అవుట్రిచ్ ఇమ్యునైజేషన్ సెషన్ ను కూడా సందర్శించి పలు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పద్మశ్రీ, పల్లె ధవాఖానా వైద్యాధికారులు డాక్టర్ సంయుక్త, డాక్టర్ రేణుక, రేడియోగ్రాఫర్లు మహేష్, భాస్కర్, సూపర్వైజర్ కనక లక్ష్మి, ఏఎన్ఎం రజిత, హెల్త్ అసిస్టెంట్లు ప్రభాకర్, గోవర్ధన్, శివశంకర్, సురేందర్, బాబు, టిబి సూపర్వైజర్ శ్రీనివాస్, 108 సిబ్బంది ఈఎంటి శ్రీనివాస్, సిస్టర్లు, డ్రైవర్ హేమ, ఆశా కార్యకర్తలు, శనిగరం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాజు, ఉప సర్పంచ్ బండెళ్ళ భరత్ కుమార్, పంచాయతీ సెక్రెటరి ప్రవళిక, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

స్థానిక కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాధవి అధ్యక్షత వహించగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ. జ్యోతి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ సామాజిక వివక్షను ఎదిరించి, అక్షరాస్యత ద్వారానే మహిళా సాధికారత సాధ్యమని నమ్మిన ధీరవనిత సావిత్రిబాయి అని, నేడు మనమందరం ఈ స్థాయిలో ఉండటానికి ఆమె చేసిన త్యాగాలే కారణం అని అన్నారు. విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణతో చదువుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎ. జ్యోతి మాట్లాడుతూ మహిళల విద్య కోసం సావిత్రిబాయి పడిన శ్రమ వెలకట్టలేనిదని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆమె సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండటమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. జ్యోతి, సీనియర్ అధ్యాపకులు ఈ. శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు రజిత, కుమార్, శారద, చంద్రశేఖర్, కుమారస్వామి, శోభ, యామిని, సురేందర్ రెడ్డి, తదితర బోధనా సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కొండగట్టుకు తరలి వెళ్లిన జనసేన సైనికులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం నుండి జనసేన పార్టీ నాయకులు కొండగట్టుకు తరలి వెళ్లారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ 35 కోట్ల 19 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన గదులు హనుమాన్ మాలవిరమణ మండపం కోసం నేడు భూమి పూజ చేయడానికి పవన్ కళ్యాణ్ రావడంతో ఆయనను కలిసేందుకు జనసేన పార్టీ నాయకులు జిల్లాల మహేష్, ఇంగే శ్రీనివాస్, కుసుంబ శివాజీ, పుల్ల సాయి కుమార్, కుసుంబ సాంబశివ రావు, కాసూరి కృష్ణ, కాసూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జనసేన పార్టీ తరఫున మర్రిపల్లిగూడెం గ్రామ సర్పంచ్గా పోటీ చేసిన కాసూరి మమతతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఫోటో దిగారు.





# యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు రైతులు నమ్మవద్దు

**జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు రైతులు నమ్మవద్దు అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి పంట సాగు విస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు తయారు చేసామని, జిల్లాకు ఇప్పటివరకు 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్), ఎఫ్పిఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన పెద్దపల్లి జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్ చేసుకొని , ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చుని తెలిపారు. ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ 2025ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ 2025 ను వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించి, 100శాతం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటింటి సర్వే సమయంలో ఓటర్ల వివరాలు తీసుకుని జాబితా మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితాలో భాగంగా 2025 వ సంవత్సరంలోని ఓటర్లను 2002 ఓటర్ జాబితాలో మ్యాపింగ్ చేయుటకు తక్కువ పురోగతిలో ఉన్న బిఎల్ఓ ల పనితీరును పరిశీలించారు. నియోజక వర్గం పరిధిలోని బూత్ స్థాయి అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ రాజయ్య , మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరిక సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూరు గ్రామంలో పురిగిరి క్షత్రియ పెరిక సంఘం పాలకుర్తి మండల కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెరిక సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కమిటీ సభ్యులకు ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ పెరిక సంఘం అభివ ద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు క షి చేస్తానని, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కల గూడూరు గ్రామ సర్పంచ్ మేడం దేవమ్మ బాపన్న, గోపు రామన్న, బోడకుంటి తిరుపతి, మేడం తిరుపతి, నల్లమల సాగర్, చెల్లె శ్రీను, కందుల శీను, బోడకుంటి సత్తయ్య, బియ్యాల విటల్, పోతురాజుల శంకరయ్య, పత్తిపాక సుధాకర్, మేడం బాపు, ముద్దసాని సతీష్, బడుగు తిరుపతి, పత్తిపాక శంకరయ్య, నలిమల మల్లేష్, చెల్లె సత్తయ్య, మేడం సాయన్న పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి చిత్రపటానికి ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని, ఈ దేశంలోని అన్ని వర్గాల మహిళలకు చదువును అందించిన గొప్ప మాతృమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అసం తిరుపతి, బొంకూరి పోశం, ఇరుగురాల సంతోష్, మల్యాల మోహన్ గౌడ్, కన్నూరి సది, ఆసం రాజు, గుండ శంకరయ్య, దొడ్ల సంతు, బూస కనకయ్య, ఒడితల శ్రీనివాస్, బర్ల కనకయ్య యాదవ్, కలగూర రాములు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

రామగిరి, ప్రభాతవార్త:

సిపిఐ భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ముగింపు బహిరంగ సభ ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 10న భారీ సభ ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి సదానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌతం గోవర్ధన్ తెలిపారు. రామగిరి మండలం సెంటనరీ కాలనీ కేఎల్ మహేంద్ర భవన్‌లో రామగిరి మండల సెక్రటరీ జూపాక రామచందర్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఈ సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు, అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును లేకుండా కుట్రలు పన్నుతుందని అన్నారు. పాత పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, రాజరత్నం, మొండయ్య, పోలు కనకయ్య, సాంబశివరెడ్డి, అడ్డురి రాజయ్య, కొమురయ్య, జగదీష్, ధర్మయ్య, రాజ లింగయ్య, నవీన్, తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త


## నైపుణ్యం అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలి ..



యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి సేవా సమితి ద్వారా అందిస్తున్న వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని ఆర్జీ 2 సేవా సమితి అధ్యక్షురాలు వనజా వెంకటయ్య అన్నారు. శనివారం కాలనీలోని సంతోష్ నగర్‌లో సింగరేణి సేవా సమితి వృత్తి శిక్షణ కేంద్రంలో బ్యూటీషియన్, మగ్గం శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు ప్రస్తుతం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లీలావతి రాముడు, పర్సనల్ డివైపిఎం వేణుగోపాల్, కో ఆర్డినేటర్ నరేందర్ రెడ్డి, సేవా సమితి అనూష, బ్యూటిషియన్ శిక్షకురాలు కళావతి, మగ్గం శిక్షకురాలు మంజుల తదితరులున్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను, అంగన్వాడి ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త మల్లేశం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు 2 లక్షల రుణమాఫీ విడుద ల

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో అర్హులైన 2 చేనేత కార్మికులకు 2 లక్షల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని కరీంనగర్ చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు జి.రాఘవ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 01,2014 నుంచి మార్చి 31,2024 వరకు చేనేత కార్మికుల సంక్షేమం సంబంధించి వర్కింగ్ క్యాపిటల్ నిమిత్తం వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం చేనేత రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో శ్రీ వెంకటేశ్వర సహకార సంఘం కనుకులకు చెందిన 2 చేనేత కార్మికులు రెండు లక్షల రూపాయలను చేనేత రుణమాఫీ కొరకు కలెక్టర్ ప్రతిపాదన పంపగా ప్రభుత్వం వాటిని పరిశీలించి రెండు మంది చేనేత కార్మికులకు రెండు లక్షల రూపాయల చేనేత రుధ మాఫీ నిధులను కార్మికుల బ్రాంచ్ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చొప్పదండి వార్త

# నాకు జరిగిన విద్యుత్ ప్రమాదంకు సాక్షి ఎమ్మెల్యే సత్యమే

**ఎమ్మెల్యే సత్యంపై పవన్ ప్రశంసల జల్లులు**

**పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న స్వామి**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

మల్యాల, ప్రభాతవార్త



తనకు గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో కొండగట్టు అంజన్న దయ వల్లనే పునర్జన్మ కలిగిందని, ఆ ప్రమాదం జరిగినప్పుడు నా వెంట అప్పుడు ఉన్నది చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సాక్షమని, అంతటి హెచ్ టి విద్యుత్తు లైన్ ప్రమాదం నుండి ఎలా బయటపడ్డానో తనకే తెలియదని, అంజన్న ఆశీస్సులతో దయ వల్లనే అంతటి ప్రమాదం నుండి బయటపడ్డానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు, అంజన్నస్వామి వారిపై అపారమైన భక్తి ,,,,నమ్మకం,,,, ఉందని పేర్కొన్నారు, రాబోయే రోజుల్లోకొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పవన్ కళ్యాణ్ అన్నారు, నేటి యువతరానికి, సమాజానికి మంచి చేయాలన్న సంకల్పం ఉన్న వ్యక్తి సత్యం తో తనకు మంచి అనుబంధం ఉందని, అలాంటి వ్యక్తి చొప్పదండికి ఎమ్మెల్యే కావడం అదృష్టం అని ప్రశంసించారు, కాగా చొప్పదండి ఎమ్మెల్యే కూడా తన ప్రసంగంలో పవన్ కళ్యాణ్ పట్ల కొనియాడారు, తాను ఉస్మానియాలో నాయకుడిగా ఉన్న సమయంలో తనకున్న అభిమానం, పరిచయం మరింత పెరిగిందని, ఎంతో తపన తో ప్రజాసేవకు అంకితమై జన సేనతోపాటు ఏకంగా ఏపీ డిప్యూటీ సీఎం గా పదవిని అలంకరించడం కూడా తనను ఎంతో సంతోషాన్ని తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు, ఇటువంటి శుభ తరుణంలో కొండగట్టుకు పవన్ కళ్యాణ్ తోడుండి అభివృద్ధికి సహకరించడం పట్ల ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు

## పవన్ కళ్యాణ్ పర్యటనలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు

మల్యాల ప్రభాతవార్త



జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యట సందర్భంగా శనివారం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొండపైన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు, కొండ గట్టు పర్యటనలో పవన్ కళ్యాణ్ అభిమానులు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున జిల్లా వైద్యాధికారి సుజాత సూచన మేరకు కొండగట్టు పైన అందుబాటులో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, రద్దీ కారణంగా సంభవించే గాయాలు అకస్మాత్తు అనారోగ్యం సమస్యలకు తక్షణ చికిత్స, వైద్య సేవలు, మందులు అందజేసేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు, జిల్లా వైద్యాధికారి సుజాత ఉపవైద్యాధికారి శ్రీనివాస్ మండల వైద్యాధికారి మోనిక శిబిరం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు,

## మానవత్వాన్ని చాటుకున్న కొత్తూరి మహేష్

చొప్పదండి ప్రభాతవార్త,



కొడిమ్యాల మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన మల్యాల రాజు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడంతో పరామర్శించి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు మల్యాల రాజు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో చొప్పదండి శాసనసభ్యులు డిసిసి జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఆయన 5వేల నగదును అందించి ఆ కుటుంబానికి భరోసా కల్పించారు భవిష్యత్తులో కూడా సంపూర్ణ సహకారాలను అందిస్తామని తెలిపారు ఈ సందర్భంగా పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

## విద్యార్థుల అభ్యున్నతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,



విద్యార్థుల విద్యారంగ అభ్యున్నతిలో తల్లిదండ్రుల పాత్ర కూడా క్రియాశీలకంగా ఉంటుందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రతి తల్లిదండ్రులు పిల్లలపై బాధ్యతయుతంగా వారి ప్రవర్తన విద్యారంగ అభ్యున్నతి పై తప్పకుండా తెలుసుకోవాలని సూచించారు విద్యార్థులకు చరవాణి దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు దీని వలన విద్యార్థులు కొన్ని చెడు ప్రభావాలకు లోను అయ్యే అవకాశం ఉందన్నారు విద్యార్థులు ప్రాథమిక దశ నుండే ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే విద్యారంగంలో ఉజ్వల భవిష్యత్తు చేకూరుతుందని అన్నారు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కలలను సాకారం చేసేలా విద్యార్థులు తయారు కావాలని సూచించారు ఈ సందర్భంగా తల్లిదండ్రులు విద్యార్థుల విద్యా రంగ అభివృద్ధిపై బోధనఅంశాల వారిగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పంచాయితీ కార్యదర్శికి నివాలర్పించిన ఎంపీడీఓలు, ఉద్యోగులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం లోని లచ్చక్కపేట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న యం.డి ఇంతియాజ్ అకాల మరణం పట్ల మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సంతాప సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ పాల్గొని ఇంతియాజ్ అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన మృతి పట్ల రెండు నిమిషాల పాటు మోనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సహోద్యోగులు మాట్లాడుతూ ఇంతియాజ్ అత్యంత నిబద్ధత గల అధికారి అని, తన విధి నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తూ, తోటి ఉద్యోగులతో ఎంతో స్నేహభావంతో ఉండేవారని, ఆయన అకాల మరణం మా అందరికీ తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి , భీమారం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అంజుమ , నీరజ, మండల పంచాయతీ కార్యాదర్శుల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ ప్రశాంత్ , ట్రెజరర్ ఇళయ చంద్ర, పంచాయతీ కార్యదర్శులు సంతోష్ కుమార్, మోనిక, శ్రీనివాస్, వాజీద్, లక్ష్మణ్, ఆదిరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో గల రెస్టారెంట్లు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి పరిశుభ్రత పాటించని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే యజమానులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పట్టణంలోని స్వీట్ హోమ్ లు, బేకరీలు, హోటల్లు, రెస్టారెంట్లు నిర్వహించే యాజమానులు పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని, సరైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జైశ్రీరామ్,,, జై హనుమాన్ నామస్మరణలతో గిరి ప్రదక్షిణలు

మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు లో శ్రీ ఆంజనేయ స్వామి వారి గిరి ప్రదక్షి ణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి హనుమాన్ భక్తులు దిగువ స్టేజి ఆంజనేయస్వామి విగ్రహం వద్ద స్వామివారి దర్శనం చేసుకుని అక్కడనుండి కొండ చుట్టూ గిరి ప్రదక్షి ణలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు కాలినడకన ప్రదక్షి ణలు చేసి అనంతరం కొండపై వై జంక్షన్ వద్ద చేరుకుని అక్కడ నుండి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, శనివారం పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామివారి గిరి ప్రదక్షి ణలు చేయడం ఎంతో మోక్షమని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తరలివచారు, అంతగాకుండా పవన్ కళ్యాణ్ పర్యటన కూడా ఇందులో కలిసి రావడంతో కొండంత అంజన్న భక్తుల వశమైంది, కార్యక్రమంలో సురేష్ ఆత్మరామ్ మహారాజ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు,





వేములవాడ వార్త

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**చందుర్తి ప్రభాతవార్త**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి మాజీ సింగిల్ విండో మాజీ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే వద్ద విద్యను అభ్యసించి మహిళలకు విద్యను అందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, మహిళల అభ్యున్నతికి అనగారి వర్గాల అభ్యున్నతికి పోరాడిన గొప్ప మహనీయురాలు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు బత్తుల కమలాకర్, సిరికొండ మల్లయ్య, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగావేములవాడ మున్సిపల్ ఓటర్ జాబితా

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపల్ పరిధిలో అధికారులు విడుదల చేసిన ముసాయిదా జాబితాపై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జాబితా మొత్తం తప్పులతడకగా మా రిందని, చనిపోయిన వారి ఓట్లను తొలగించకపోగా ఒక్కో వ్యక్తికి రెండు లేదా మూడు చోట్ల ఓట్లు వస్తున్నాయని నాయకులు వెల్లడించారు. ఓటర్ లిస్టు తయారు చేయకముందు బూతు లెవల్ అధికారులు ప్రతి ఇంటికి తిరిగి తనిఖీ నిర్వహించి ఓటర్ జాబితా తయారు చేయాల్సి ఉండగా పాత జాబితానే యధావిధిగా అచ్చు వేసినట్లుగా పలువురు పేర్కొన్నారు కాగా వార్డుల విభజన యధావిధిగా కొనసాగినా.. ఒక్కో వార్డులో 100నుంచి 200ఓట్లు వేరే వార్డుకు మార్చడం వెనుక రిజర్వేషన్లకే ప్రమా దం ఏర్పడే అవకాశం ఉందని, ఇది ఓటర్లకు తెలియకుండా ఎలా ఇతర వార్డులకు మార్చారం టూ విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం 1 అక్టోబర్ 2025 నాటి ఓటర్ నమోదును పరిగణంగా తీసుకున్నారు. మున్సిపల్ లో 28వార్డులు ఉండగా 40,877మందిని చూపుతూ ఓటర్ జాబితాను మున్సిపల్ అధికారులు విడుదల చేశారు. వార్డుల విభజన ప్రక్రియ జరిగి నప్పుడు పాత వార్డుల వారీగానే జాబితా విడుదల చేస్తే ఓటర్లను ఎలా తగ్గిస్తారంటూ స్థానిక నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఓటర్లు కోరకుండానే ఇతర వార్డులకు బదిలీ జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. కొన్ని వార్డులలో వందకు పైగా ఓట్లు మార్పిడి జరిగినట్లు గా నాయకులు అంటున్నారు. వేరే వార్డుకు ఓట్ల మార్పిడి జరిగితే రిజర్వేషన్లకే ప్రమాదం ఏర్పడే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చెల్మెడ చేతుల మీదుగా సెస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ఆధ్వర్యంలో సెస్ 2026 క్యాలెండర్ ను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీ నరసింహారావు చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భముగా చెల్మెడ మాట్లాడుతూ.. 2026 సెస్ క్యాలెండర్ ఆవిష్కరించడం అభినందనీయమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, నాయకులు చెప్యాల గణేష్, తలారి నర్సయ్య, నాగులపెల్లి రవీందర్, అల్లూరి గంగారెడ్డి, ఉప్పులూటి గణేష్, దయ్యాల నారాయణ, ఆకుల గంగాదర్, ఏనుగు రాజు, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

**చందుర్తి ప్రభాతవార్త**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను చందుర్తి మండలం మూడపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో శనివారం బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ చేశారు, కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు, పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే పేద విద్యార్థుల దృష్టిలో పెట్టుకొని ఎంపి బండి సంజయ్ నియోజకవర్గ పరిధిలోని ఆయా పాఠశాలలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించారన్నారు,బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు




సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జితేందర్,మల్లేశం, సర్పంచ్ లు మరాఠి మాలిక్,చిలుక మల్లేశ్వరిఅంజి బాబు, నరాగుల వాణి గంగాస్వామి ఉప సర్పంచ్ జీవన్ రెడ్డి బీజేపీ నాయకులు పొంచెట్టి రాకేష్,పెరుక గంగరాజు, చింతకుంట గంగాధర్, తిరుమల్ రెడ్డి, కమలాకర్ సాగర్, పెరుక రంజిత్, మల్లేశం, హనుమయ్య చారి, కుసుంబ లింగారావు, రాజు, పత్తిపాక శ్రీనివాస్, పాటి సుధాకర్, దివ్యసాగర్, మహేందర్ రెడ్డి, బండెల వెంకటేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బైపాస్ రోడ్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

వేములవాడ మొదటి బైపాస్ రోడ్ లో మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకేజ్ కావడంతో భగీరథ నీళ్లు వృధాగా మూలవాగులో కలుస్తున్నాయి. పైప్ లైన్ లీకేజ్ పై కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని కాలనీలో వారానికి ఒకసారి నీళ్లు వస్తున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని మిషన్ భగీరథ పైపు లైన్ ను రిపేర్ చేసి నీరు వృధాగా పోకుండా చర్యలు తీసుకోవాలని వృధాగా పోతున్న నీళ్లను కట్టడి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## చందుర్తిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త**



భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో గ్రామ సర్పంచి పులి సత్తయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం వారి జీవిత భాగస్వామి జ్యోతిభాపూలేతో కలిసి సమాజంలోని కులభూతం అసమానతలపైన నిరంరం పోరాటం చేశారని గుర్తు చేశారు, కులవ్యవస్థ,స్త్రీ దాస్యానికి వ్యతిరేక పోరాటంచేసిన,సావిత్రిబాయి పూలే కేవలం విద్యకే పరిమితం కాకుండా, కుల వివక్ష, స్త్రీల అణచివేత,బాల్యవివాహం సతి సంప్రదాయం వంటి దురాచారాలపై నిర్భయంగా పోరాడారన్నారు,అస్పృశ్యుల కోసం పాఠశాలలు, ఆశ్రమాలు ప్రారంభించి వారికి సమాన గౌరవం కల్పించాల్సిన అవసరాన్ని సమాజానికి చాటిచెప్పారన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టె ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగుల శంకరయ్య, మర్రి కృష్ణ నాయకులు చిలక భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలి.

**ప్రభాతవార్త కొనరావుపేట**




మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండలని నిజామాబాద్ మార్కెట్ చైర్మన్ కప్పకాయల ఎల్లయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలో మున్నూరు కాపు ప్రజాప్రతినిధులను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మున్నూరు కాపులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మున్నూరు కాపులు రాజకీయంలో అన్ని రంగాల్లో ముందుండి ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కప్పకాయల బాలరాజు మార్కెట్ డైరెక్టర్ మల్లారెడ్డి సర్పంచులు మంథని గీతాంజలి సంతోష్ అవురం మానస శరత్ ఉప సర్పంచ్లు పునీత్ సంపత్ మురళి వార్డు సభ్యులు ప్రధాన కార్యదర్శి తోట మల్లేశం నాయకులు దండు విష్ణు కాసర్ల నారాయణ దేవేందర్ సాగర్ కుంట శీను తదితరులు పాల్గొన్నారు

## పొగ మంచుతో నిండిపోయిన వేములవాడ ప్రధాన రహదారులు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా పొగ మంచు కమ్మేస్తుంది. తెల్లవారుజాము నుండి పొగ మంచుతో నిండిపోవడంతో వాహనదారులకు, ఉదయం వాకింగ్ చేసే పాదాచారులకు ఇబ్బంది ఎదురవుతుంది. వేములవాడ తిప్పాపురం బస్టాండ్ నుండి సిరిసిల్ల వరకు పొగ మంచుతో నిండిపోవడంతో వాహనాలకు లైట్లు వేసుకొని ప్రయాణం చేస్తున్నారు. ఎదురుగా వచ్చే వెహికల్స్ కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే తెల్లవారుజామున ఏర్పడే పొగ మంచు వాతావరణాన్ని కనువిందు చేస్తుంది

## మల్యాల లో చిన్నారులకు అక్షరాభ్యాసం



**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నాలుగవ అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సంధ్య పిల్లల తల్లులు, ఆరోగ్య లక్ష్మీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

**చందుర్తి ప్రభాతవార్త చందుర్తి**

మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో పొయ్యి వద్ద ప్రమాదవశా త్తు నిప్పు అ ంటుకొని ఓ వృద్ధురాలు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది, పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన తీగల నర్సవ్వ (70) అనే వృద్ధురాలు ఆరు రోజుల క్రితం తన ఇంటిలో పొయ్యిలో మంట పెడు తుండగా ప్రమాదవశాత్తు ఆమె వేసుకున్న నైటికి నిప్పు అంటుకోవడంతో గాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. మృతురాలి కూతురు మెరుపుల దేవలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## మంత్రి శ్రీధర్‌బాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం



రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వకీలుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి దూప దీప నైవేద్య పథకాన్ని మంజూరు చేయించినందుకు మంత్రి శ్రీధర్‌బాబు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్ర పటానికి గ్రామస్తులు శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుందారపు కొమురయ్య, ఎఎంసి డైరెక్టర్ గుగులోత్ ప్రవీణ్ కుమార్, రామగిరి మండల ఎన్ఎస్‌యుఐ నాయకుడు మోత్కూరి నవీన్ గౌడ్, మాజీ ఎంపిటిసి బానోత్ చందు నాయక్, మాలోత్ చంద్రయ్య, ఆడిచర్ల సత్తయ్య, సామల రవి, ఆడిచర్ల రజిని, రేవెల్లి మీనా తదితరులున్నారు.

## పాత్రికేయునికి సిపిఐ నేతల పరామ ర్శ

రామగిరి, ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు బండ సాయి శంకర్‌ను సిపిఐ నాయకులు శనివారం పరామర్శించారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామంకు చెందిన బండ సాయి శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతన్ని ఆయన గృహంలో పరామర్శించి, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కమాన్‌పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం, జిల్లా కమిటీ సభ్యులు ఎల్.ప్రకాష్, కల్లేపల్లి నవీన్, దాసరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో భద్రతపై సిఐ తనిఖీ



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, ఎటిఎంల వద్ద భద్రతపై సిఐ ఇంద్రసేనా రెడ్డి శనివారం తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పక్కన ఎస్‌బిఐ బ్యాంక్, న్యూ అశోక్ థియేటర్ పక్కన యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రమేష్ నగర్‌లోని యూనియన్ బ్యాంక్‌లలో, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్, ఇండియన్ బ్యాంక్ అలహాబాద్ బ్యాంక్ మార్కండేయ కాలనీ, గాయత్రి బ్యాంక్ లక్ష్మీ నగర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లక్ష్మీ నగర్, ఎటిఎం సెంటర్‌లలో సిఐ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ఐ అనూష, క్రైమ్ పార్టీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఎటిఎంల వద్ద తనిఖీలు చేప ట్టా రు. సిఐ మాట్లాడుతూ నేరా నియంత్రణ ముందస్తు చర్యలలో భాగం గా బ్యాంక్, ఎటిఎం సెంటర్లలో అలారం పనిచేసేలా చూడాలని, అదే విధంగా హై రిజల్యూషన్ కలిగిన సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అవి పని చేస్తున్నాయా లేదా తప్పనిసరిగా చెక్ చేయాలని సూచించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సిసి కెమెరాల వలన నిందితులను గుర్తించ డానికి, అనుమానాస్పద వ్యక్తులు బ్యాంకు, ఎటిఎం పరిసరాల్లో తిరిగినా కూడా గుర్తించే అవకాశం ఉంటుందని సిఐ బ్యాంక్ అధికారులకు సూచించారు.

## కస్తూర్బాలో సావిత్రి బాయి పూలే జయంతి



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల ంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా చేపట్టారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరి సంతోష్ కుమార్‌తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## నేటి నుంచి పీర్ పహాడ్‌లో ఉర్సు ఉత్సవాలు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని బేగంపేటలో పీర్ పహాడ్ దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం అవుతాయని దర్గా కమిటీ నిర్వాహకులు ముజాయిద్ తెలిపారు. ఈ ఉత్సవాలు రెండు రోజుల పాటు జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి చందాల ఉత్సవాన్ని నిర్వహిస్తారని, సోమవారం రోజున దర్గా వద్ద జాతర కార్యక్రమం జరగనుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, లంగర్ నిర్వహణతో పాటు భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు దర్గా కమిటీ సభ్యులు వెల్లడిరచారు. పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు పెద్దపల్లి జిల్లా పరిసర ప్రాంతాల నుండి, మహారాష్ట్ర నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రార్థనలు చేయనున్నారని, శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సహకారం అందిస్తున్నారని తెలిపారు.

## టిటిడికి సనత్ కుమార్‌రూ.23లక్షల విరాళం

రామగిరి, ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానానికి బిజెపి మంథని నియోజక వర్గ సీనియర్ నాయకులు, గిగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ యువ పారిశ్రామిక వేత్త రేండ్ల సనత్ కుమార్ రూ.23లక్షల విరాళాన్ని అందజేశారు. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ఆయన శనివారం తిరుమల తిరుపతి దేవస్థానంను దర్శించుకున్నారు. అనంతరం టిటిడి చైర్మన్ బిఆర్ నాయకుడుకి, ఎస్‌వి ప్రాణదాత ట్రస్ట్‌కు రూ.11.5లక్షలు, బర్డ్ ట్రస్ట్‌కు రూ.11.5లక్షలు మొత్తం 23లక్షల చెక్‌ను టిటిడి చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. మంథని నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, స్వామివారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు.

# మంథని వార్త



## పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా అక్కల నారాయణ

ముత్తారం, ప్రభాతవార్త:



పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనను పెరిక కుల సంఘం మండల అధ్యక్షునిగా నియమించినందుకు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్, ఉపాధ్యక్షుడు అల్లం తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజులకు అక్కల నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కల నారాయణ మాట్లాడుతూ పెరిక కుల సంఘ అభివద్ధికి, కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పెరిక కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీలతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతానని అన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న చైతన్య జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా శనివారం ప్రశంసపత్రం అందుకున్నారు. సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయురాల్లను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా దరియాపూర్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు చైతన్యకు కలెక్టర్ శాలువా కప్పి, ప్రశంసపత్రాన్ని అందజేసి సత్కరించారు. కాగా ఉపాధ్యాయురాలు చైతన్యను ఎంఇఓ హరిప్రసాద్‌తోపాటు తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## ముత్తారం జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



ముత్తారం, ప్రభాతవార్త:

దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, మహిళలకు, పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందించిన మహానీయురాలని సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. కళాశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలిని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సెలర్ జె.రాజేశం, ఎన్.లింగమూర్తి, ఎన్.పూర్ణచందర్, పి.జయ, డాక్టర్ చంద్రమోళి, డాక్టర్ శివదాస్, వెంకటకృష్ణ, రాజనర్సు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



**గొల్లపల్లి, ప్రభాతవార్త :**
భారతదేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు పాలనాధికరి బిఎస్ లత అన్నారు. బోధి స్వచ్ఛంద సంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్ లతా హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సంఘ సంస్కర్త సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. స్త్రీలు చదువుకోవడం అపరాధంగా భావించే కాలం లో అనచివేతకు గురైన వర్గాలకు విద్యా అనే ఆయుధాన్ని అందించి న తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచారన్నారు. బోధి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బొల్లె రాజన్న మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ను స్మరించుకోవడమే కాకుండా సమానత్వం, సామాజిక న్యాయం పట్ల నేటి సమకాలీన సమాజంలో ఆమె జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమనీ ముఖ్యంగా మహిళలు విద్యా అవకాశాల పట్ల మన దృక్పథాన్ని మార్చే శక్తి కలిగి ఉందనీ సామాజిక మార్పుకు ఆయుధం విద్య అని ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించేలా చూడాలన్నారు. అనంతరం మండలంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉప సర్పంచ్ లను శాలువాలతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి మజీద్, ఎంపీడీవో రవీందర్ రావు, కేజీబీవి ఎస్ వో పద్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య, బోధి స్వచ్ఛంద సంస్థ కోశాధికారి చౌటపెల్లి తిరుపతి, కార్యదర్శి అంకం భూమయ్య, మండల సర్పంచుల ఫ్లోర అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, పాత్రికేయులు గోవర్ధన్, అభిషేక్ రెడ్డి, ఖాజామయా, శ్రీను, సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## చందుర్తిలో కొనసాగుతున్న భూ సర్వే

**చందుర్తి ప్రభాతవార్త**
చందుర్తి మండల కేంద్రంలోని బోడగుట్ట శివారులోని సర్వే నెంబర్ 442లో ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డ వేములవాడఆర్డీవో రాధా బాయ్ ఆదేశాలు జారీ చేయడంతో రెండవ రోజు శనివారం సర్వే కొనసాగింది. బోడ గుట్ట ప్రాంతంలోని 54ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా ఇందులో సగానికి పైగా కబ్జాకు గురి కాగా, మరికొంత భూమిని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ పట్టాలలిచ్చారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వేములవాడ నియోజకవర్గానికి రూ.200 కోట్లతో మంజూరైనా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టేందుకు 22 ఎకరాల స్థలం అవసరం ఉండడంతో ఈ భూమిని సర్వే చేస్తున్నట్లు సమాచారం. ఆది, సోమ వారంతో సర్వే కోలిక్కి వచ్చి హద్దులు నిర్వహిస్తామని సర్వేయర్లు తెలిపారు, ఈ సర్వేలో మండల సర్వేయర్ చామంతి తో పాటు కొనరావుపేట, వేములవాడ సర్వేయర్లు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణంపై తిమ్మాపూర్ లో వివాదం

**చందుర్తి ప్రభాతవార్త**
చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణంపై వివాదం ముదురుతుంది. గ్రామంలో గతంలో ఊరికి సంబంధం లేని ఓ వ్యక్తి చర్చి నిర్మాణం కోసం అనుమతులు కోరగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇప్పుడు అదే వ్యక్తి తన సొంత ఇంటి నిర్మాణం కోసమని చెప్పి అనుమతులు తీసుకొని చర్చి నిర్మాణం మొదలు పెట్టారని తిమ్మాపూర్, రామన్నపేట గ్రామస్తులు అడ్డుకున్నారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఏదైనా ఉంటే పోలీస్ స్టేషన్ కు వచ్చి మాట్లాడు కోవాలని ఇరువర్గాలకు సూచించారు, అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో చర్చి నిర్మాణాన్ని నిలిపివేయాలని ఎంపీడీవో రాధ, ఎంపీ ఓ ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు.

## పేకాట స్థావరాలపై సీసీఎస్ పోలీసుల దాడులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;**
జూదం ఆడే వాళ్లకు గ్రామ శివారు ప్రాంతాలు శిబిరాలుగా మారాయి. కొంత కాలంగా గుట్టుచప్పుడు కాకుండా జూదం ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేయడంతో శిబిరాల గుట్టు రట్టయింది. మండలంలోని రామన్నపేట, కొలనూర్ గ్రామాల మధ్య ఉన్న ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్న 10 మంది పేకాట రాయుళ్లను శుక్రవారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.65,900 ల నగదును స్వాధీనం చేసుకుని కోనరావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. శివారు ప్రాంతాల్లో నిర్మించుకున్న ఫాం హౌస్, గెస్ట్ హౌస్ లు ఇలాంటి కార్యకలాపాలకు అడ్డాలుగ మారాయని అనడానికి శుక్రవారం రాత్రి జరిగిన పోలీసుల దాడులే నిదర్శనంగా నిలిచాయి. ఇకనైనా గ్రామ శివారు ప్రాంతాలపై పోలీసులు నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నగదు పేకాట రాయుళ్ల నుంచి లభించిందని ప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది.

## చందుర్తి బస్టాండ్ లో కొండచిలువ ప్రత్యక్షం

చందుర్తి ప్రభాతవార్త చందుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ బస్టాండ్ ప్రాంతంలో జనవాసాల్లోకి కొండచిలువ ( పెంజర) శనివారం రాత్రి ప్రత్యక్షమైంది, బస్టాండ్ ప్రాంతాన్ని అనుకోని వ్యవసాయ పంట పొలాలు ఉండడంతో ఈ పాము ప్రత్యక్షమైనట్లు గ్రామస్తులు తెలిపారు, బస్టాండ్ ప్రాంతానికి కొండచిలువ రావడంతో కాలనీ ప్రజలు భయాందోళనకు గురయ్యారు, ఇట్టి కొండచిలువను యువకులు కొట్టి చంపారు.

## ఎపికే ఫైల్స్ ను ఇన్ స్టాల్ చేసుకోవద్దూ

**వేములవాడ రూరల్, ప్రభాతవాస్తైబర్**
నేరాలకు గురికాకుండా వేములవాడ రూరల్ మండల పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తెలంగాణా సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం పేరుతో ప్రజలకు సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయనే విషయాన్ని వివరిస్తున్నారు. వేములవాడ రూరల్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ రాజశేఖర్ మండలం లోని వట్టెల, ఫాజుల్ నగర్, తూర్కాషినగర్, నమిలిగుండుపల్లి, నూకలమర్రి, చెక్కపల్లి, ఎదురుగట్ల గ్రామాలలో వ్యాపార సంస్థలు, బస్టాండ్ కూడళ్ళు, పాఠశాలలు, షాపింగ్ మాల్స్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సైబర్ క్రైం నివారణపై పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ, ఏపీకే ఫైల్స్ స్కామ్ ప్రస్తుతం అధికంగా జరుగుతుందని, ఎవరు కూడా ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దు అని సూచించారు. ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ దుర్వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని, లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ క్రైం నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే మోసాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, వినయ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగించాలి

**ప్రభాతవార్త కోనారావుపే**
సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగించాలని ప్రభుత్వ ఎంపీపీ ఎస్ ప్రిన్సిపల్ మదన్ లాల్ అన్నారు శనివారం పి ఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాలలోసావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించరు అనంతరం మహిళాఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానం చేశారు ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విజయ్ కుమార్. భాస్కర్. రాము. వెంకటేశం. శృతి రాధ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**. ప్రభాతవార్త కోనరావుపే**




సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులుఅన్నారు శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారుసైబర్ నేరాలు పై ప్రతి ఒక్కరికి తెలవాలని మీ ఫోన్ ఓటిపి ఎవరికి చెప్పవద్దని ఎందరో అవగాహన లేక డబ్బులు పోగొట్టుకుంటున్నారని సైబర్ నేరాల లో మోసపూరితమైన వ్యక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ లు అన్ని గ్రామాలలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అజయ్. మహిళ కానిస్టేబుల్ సంధ్య రాణి




## నృసింహాలయాన్ని దర్శించుకున్న పెద్దపెల్లి డిసిపి

**ధర్మపురి, ప్రభాతవార్త.**



ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయాన్ని పెద్దపెల్లి డిసిపి బి రామ్ రెడ్డి శనివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాన్ని వారికి అందించారు. అనంతరం దేవస్థానం చైర్మన్ స్వామి వారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ , సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా అధ్యాపకులకు సన్మానం

**ధర్మపురి, ప్రభాతవార్త.**



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇంపాక్ట్ ధర్మపురి క్లబ్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని మహాత్మ జ్యోతి పూలే డిగ్రీ కళాశాలలోని మహిళా అధ్యాపకులైన సంధ్యారాణి, రాజశ్రీ లను శనివారం ఘనంగా సన్మానించారు. ఇంపాక్ట్ ధర్మపురి క్లబ్ ప్రెసిడెంట్ పెద్ది శివకుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణన్, వైస్ ప్రిన్సిపాల్ మల్లేష్, ఇంపాక్ట్ ధర్మపురి క్లబ్ సభ్యులు సుమలత, పాల గణేష్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీపాలకవర్గానికి సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త : మండలంలోని వెనుగుమట్ల నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం శాలువాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల రాంగోపాల్రెడ్డి మాట్లాడుతూ మండలంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించారని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ గ్రామ సమస్యలు పరిష్కరిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నూతన పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా నూతన పాలకవర్గానికి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, సర్పంచ్ నక్క స్రవంతి జమలాకర్, ఉపసర్పంచ్ గొల్లపెల్లి స్వామి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయిది కీలకపాత్ర

## ఆమె కృషి చిరస్మరణీయం

## అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

<u>కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:</u>

సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదట బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళల విద్యాభివృద్ధికి బాటలు వేసి ఆదర్శంగా నిలిచారని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ అశ్విని వాకడే తానాజీ పేర్కొన్నారు. ఆమె కృషి వల్లే నేడు మహిళలన్నిరంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆ మహనీయురాలు చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళల హక్కులు విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సావిత్రిబాయి చిన్నప్పట్నుంచి





పోరాటపటిమా ధైర్యంతో ముందుకు సాగారని ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకెళ్లాలని సూచించారు. సేవ, విద్య ద్వారా సమాజ పరివర్తనకు తన జీవితాన్ని అంకితం చేసిన మార్గదర్శక సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే సమానత్వం, న్యాయం, కరుణ సూత్రాలకు కట్టుబడి పనిచేశారని, సామాజిక మార్పుకు విద్య అత్యంత శక్తివంతమైన సాధనమని పూలే దృఢంగా విశ్వసించారనీ తెలిపారు. జ్ఞానం, సాధన ద్వారా జీవితాలను మార్చడానికి ఆమె తన జీవితాన్ని అంకితం చేశారనీ, అణగారిన వర్గాలకు పూలే చేసిన కృషి, సేవ మానవత్వానికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలోని మోడల్ స్కూల్ కస్తూర్బా ప్రభుత్వ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల మహిళా ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఆయా పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు మరింత అంకితభావంతో ఇదే స్ఫూర్తితో పనిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్ జిఈసిఓ కృపారాణి, విద్యాశాఖ అధికారులు, మహిళ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతోత్సవాలు

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:</u>

సంఘ సంస్కర్త, సామాజిక విప్లవకారిని, ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మాత సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు శనివారం జమ్మికుంటలో అంబేద్కరిస్ట్, కవి, రచయిత మారేపల్లి బిక్షపతి ఆధ్వర్యంలో బహుజన సామాజిక పరివర్తన వేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజరాబాద్ ఏసిపి మాధవి హాజరై



మాట్లాడుతూ మన తెలంగాణ ప్రాంత ఆడపడుచు సావిత్రిబాయి పూర్వికుల మూలాలు నిజామాబాద్ జిల్లా బోధన్, నాందేడ్ పరిసర ప్రాంతాల్లో ఉన్నారని, ఆమెకు 9వ యేటనే 12 సంవత్సరాల మహాత్మ జ్యోతిరావు పూలే తో 1840లో వివాహం జరిగిందని, నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్తనే మొదటి గురువు ఆయన ప్రోత్సాహంతోనే అక్షరాభ్యాసం చేసి చదువు నేర్చుకొని విద్యావంతురాలైందని అన్నారు. అలాగే భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిందని కొనియాడారు. నేడు స్త్రీలు ఉన్నతమైన స్థానాల్లో అంతరిక్ష పరిశోధనలో ఉన్నారంటే దానికి స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అని అభివర్ణించారు, అనంతరం మహిళా ఉద్యోగులందర్నీ ఏసిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్, సహకార సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు పింగిలి రమ రమేష్, పబ్బు భార్గవి, పూదరి రేణుక శివకుమార్, డాక్టర్ వర్ణ, గుంటి సామ్రాజ్యం, మెప్మా అధికారిని మల్లేశ్వరి, బుడిగ శ్రీకాంత్, సాయిని రవి లతో పాటు ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ ఉద్యోగినీలతో పాటు సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

**-- హుజురాబాద్‌లో...**

మహిళల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరి పాఠశాల వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలే జయంతి ఉత్సవ కమిటి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ... పూర్వంలోనే మహిళలు చదువు వల్లనే అభివృద్ధి చెందుతారని సమాజానికి ఉద్భవించిన గొప్ప మహిళా నాయకురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె సంకల్పం వల్లనే మహిళా అక్షరాస్యత పెరగడానికి కారణమైందన్నారు. మహిళా సాధికారత కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే జయంతి కమిటి అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, పలువురు ప్రజాసంఘాల నాయకులు, మహిళా సంఘ నేతలు పాల్గొన్నారు.



# రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ...

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 జనవరి 3 వ రోజు కార్యక్రమం లో భాగం గా శనివారం జిల్లా రవాణాశాఖ కరీం నగర్ ఆధ్వర్యం లో 150 మంది శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల తో ద్విచక్ర వాహన డ్రైవర్ల కు అవసరమ్కైన అవగాహన కోసం ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కన్నా ముందు జువ్వాది చొక్కా రావు ట్రాఫిక్ పార్క్ శిక్షణ కేంద్రం కాన్ఫరెన్స్ హాలులో విద్యార్థినీ, విద్యార్థుల ను ఉద్దేశించి కరీం నగర్ రవాణాశాఖ డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌పి. పురుషోత్తం మాట్లాడుతూ దేశం లో, రాష్ట్రం లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల లో అధిక శాతం మోటర్ సైకిల్ డ్రైవర్లే మరణిస్తున్నారని చెప్పారు. వారి మరణాల కు కారణం హెల్మెట్ ధరించక పోవడం తో పాటు ఇతర కారణాల ను పి.పి.టి ద్వార విద్యార్థుల కు వివరించారు. ఈ కార్యక్రమం లో డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి, యమ్.వి.ఐ. లు రవి కుమార్, నాగలక్ష్మి, కవిత, ఏ.యమ్. వి.ఐ. లు హరిత, స్రవంతి, సురేష్ , రవాణాశాఖ సిబ్బంది, ఆర్.అండ్. డి.ఇ కిరణ్ , రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డి నేటర్ డాక్టర్ నీలం సంపత్ పాల్గొన్నారు. విద్యార్థులతో అవగాహన ర్యాలీ... కరీంనగర్ జిల్లా డీటీసీ పి. పురుషోత్తంతిమ్మాపూర్, జనవరి 3 జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు20 26 లో భాగంగా 3వ రోజు శనివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రవాణా శాఖ(ఆర్టిఏ)కార్యాల్నాయ ఆవరణలోని చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో గల కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు భద్రత వంటి పలు అంశాలపై ఏర్పాట్లు చేసిన అవగాహన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఉప రవాణాశాఖ అధికారి (డీటీసీ) పి. పురుషోత్తం హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు పుర స్కరించుకొని!!రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచే లక్ష్యంతో జనవరి 1 నుండి 31 వరకు అవగాహ న, తనిఖీలు వంటి కార్యక్రమాలు చేపడుతు న్నట్లు, ఇందులో వాహనదారులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం, తనిఖీలు వంటి అనేక కార్యక్ర మాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సులు, విస్తృత తనిఖీలు చేపట్టేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఖిసడక్ సురక్ష జీవన్ రక్షఖి నినాదంతో రోడ్డు భద్రతా నిబంధనలు, ప్రాణాలను రక్షించడం, ప్రతి ఒక్కరి లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడం వంటి పలు అంశాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. అనంతరం రవాణా శాఖ కార్యాలయం నుండి విద్యా ర్థులు, అధికారులు, సిబ్బందితో కలిసి బ్యానర్లు, ప్లకార్డ్స్ చేత పట్టుకుని ప్రధాన రహదారి మీదు గాఅవగాహన ర్యాలీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎమ్ విఐలు రవి కుమార్, నాగలక్ష్మి, కవిత, ఏఎమ్ విఐలు హరిత, స్రవంతి, సురేష్ , సిబ్బంది, ఆర్అండ్ బి డి.ఇ కిరణ్, రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ డా. నీలం సంపత్ తో పాటు పలు పాఠశాలల విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు



# పద్మశాలీయులందరూ రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

రామగిరి, ప్రభాతవార్త:

గ్రామస్థాయి నుంచే పద్మశాలీయులందరూ ఐకమత్యంతో రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగి గుర్తింపు పొందాలని పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి కమాన్‌పూర్ (కమాన్ పూర్, రామగిరి) మండలాల పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామం పద్మశాలి భవనంలో కమాన్‌పూర్ మండలం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరై అభినందిస్తూ, వారికి ప్రశంస పత్రాలను, పద్మశాలి కులదైవం ఫోటోలు



జ్ఞాపికగా అందజేస్తూ, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, మాజీసర్పంచ్ ఎల్లే రామ్మూర్తి, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, రొంపికుంట అధ్యక్షులు కూరన మల్లయ్య, రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ, అధ్యక్షులు చిప్ప రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట లక్ష్మినర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, పోపా జిల్లా అధ్యక్షులు మాటేటి శంకర్, ఉపాధ్యక్షులు మోర శ్రీనివాస్, ఓదెల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ పర్స రమేష్, అంతర్గాం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎనగందుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అనుమ లింగయ్య, పద్మశాలి నాయకులు కుందారపు రాములు, బండి రాజనర్సు, బత్తుల సమ్మయ్య, గుండేటి శంకర్, బండి లక్ష్మణ్, రొంపికుంట గ్రామ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కుందారపు శంకర్, నాయకులు గుండేటి శంకరయ్య, గుండేటి శ్రీమూర్తి, తౌట బాలక ?, వడాల మల్లేష్, కుందారపు సతీష్, శేఖర్, మొండయ్య, మల్లేష్, వెంకటేష్, కొండి శంకర్, సంతోష్, వేముల శ్రీనివాస్, రాంపల్లి రవి, మచ్చ అంజయ్య, కొండి సాయి, మాటేటి దామోదర్, కుందారపు పోచాలు, చంద్రయ్య, తదితరులున్నారు.

# 70కి పైగా హక్కులు సాధించిన ఘనత టిబిజికెఎస్‌ది

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి గుర్తింపు సంఘంగా 70కి పైగా హక్కులు సాధించిన ఘనత టిబిజికెఎస్‌దేనని యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని టిబిజికెఎస్ కార్యాలయంలో యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓసిపి 3 బేస్ వర్క్ షాప్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కారుణ్య నియామకాలు, మ్యాచింగ్ గ్రాంట్, అండర్ గ్రౌండ్ కార్మికులకు యూనిఫాం, వన్ పర్సెంట్ విద్యుత్ ఛార్జీల రద్దు, ఏసీలకు ఉచిత



విద్యుత్, 10 లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగి చెల్లింపు, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, రెండు అదనపు పిహెచ్‌డిలు ఇలా టిబిజికెఎస్ అనేక హక్కులు సాధించిందన్నారు. ప్రస్తుత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని అన్నారు. 2 సంవత్సరాలు దాటిన ఏ ఒక్క ప్రధానమైన హామీని కూడా అమలుపరచ లేకపోయారని, కారుణ్య నియామకాలు కూడా రద్దు చేసుకునే ప్రక్రియలో ఈ సంఘాలు ఉన్నాయని అన్నారు. టిబిజికెఎస్ బేస్ వర్క్‌షాప్ ఇన్‌చార్జిగా పల్లె నాగరాజు, అసిస్టెంట్ ఇన్‌ఛార్జిగా బెజ్జాల రమేష్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బేతి చంద్రయ్య, హరిప్రసాద్, అనిల్ రెడ్డి, రవి తేజ, శ్రీనివాస్, వెంకటేష్, మార్క నరేష్, శ్రీనివాస్, బురికి రమేష్, ముక్కెర రమేష్, శ్రీధర్, రాజేష్, కమలాకర్, ప్రభాకర్ తదితరులున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే ప్రయత్నాలు తగవు

గోదావరి ఖని,ప్రభాత వార్త:

......గ్రామీణ పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ధర్నాలో జాతీయ కార్మిక సంఘం నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజలకు భరోసాగా నిలిచిందని, అలాంటి పథకాన్ని నిధుల కోతలు, ఖర్చుల పరిమితులు, విధాన మార్పుల ద్వారా బలహీనపరచడం అన్యాయమని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు రెండవేల ఐదవ సంవత్సరంలో బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కోట్లది గ్రామీణ కుటుంబాలకు ఇది జీవనాధారంగా మారిందని, అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తన వాటాను తగ్గిస్తూ కార్మిక వ్యతిరేక ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. హక్కుల ఆధారంగా, డిమాండ్





వచ్చినప్పుడు అమలవాల్సిన ఈ పథకాన్ని నిధుల కొరతతో, సరఫరా పరిమితులతో నడిపే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం వంద రోజుల ఉపాధి హామీ చట్టం ప్రపంచంలోనే అతిపెద్ద హక్కుల ఆధారిత ఉపాధి కార్యక్రమంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి పెరిగిందని, వ్యవసాయ ఆఫ్ సీజన్‌లో ఆదాయ స్థిరత్వం ఏర్పడిందని చెప్పారు. మహిళలు, ఎస్సీలు, ఎస్టీలకు ఆర్థిక భద్రత కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించిందన్నారు. నిధుల కోతల కారణంగా పనిదినాలు తగ్గిపోవడం, వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం జరగడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితులు దళితులు, ఆదివాసీలు, మహిళా కార్మికులు, చిన్న రైతులు, భూమిలేని కూలీల జీవన భద్రతపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులు, చెక్‌డ్యామ్‌లు, చెరువులు, సాగునీటి కాలువలు, గ్రామీణ రహదారులు, పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి శాశ్వత ఆస్తులు ఏర్పడ్డాయని తెలిపారు. ఇవి భూగర్భ జలాల పునఃపూరణకు, వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ధర్నాలో రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు వివిధ జిల్లాల నుంచి సుమారు రెండు వేల మందికి పైగా కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## చీరల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు అందించే చీరల పంపిణీ లక్ష్మి పురం సర్పంచ్ మ్యాకల లావణ్య జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పాటుపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగిలి



తిరుపతి వార్డ్ మెంబర్లు వంచిక రజిత మల్లేష్ బోయిని పూల ఐలయ్య ఉమ్మారెడ్డి చంద్రకళ సమ్మిరెడ్డి కొండిల్ల అశోక్ నల్లకొండిల్ల సుజాత స్వామి కార్యదర్శి మాదాసి ప్రసాద్ దితి లక్ష్మీ పాల్గొన్నారు

## వాహనంతో రోడ్డు ఎక్కారంటే బాధ్యతగా వ్యవహరించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వాహనంతో రోడ్డు ఎక్కారంటే అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా వ్యవహరించాలని పెద్దపల్లి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ మధు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, రోడ్డు మీద పాటించాల్సిన ట్రాఫిక్ సంకేతాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్పష్టంగా వివరించారు. అలాగే విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలని ప్రోత్సహించారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, కేవలం ట్రాఫిక్ సిబ్బందే కాకుండా ప్రతి వ్యక్తి స్వీయ సంరక్షణ నియమాలు పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి కోర్సులు

రామగిరి, ప్రభాతవార్త:



వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కోర్సులు ప్రారంభం కానున్నాయని సంస్థ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు భూపెల్లి జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషన్ కోర్సుల్లో 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం కోర్సులకు సంబంధించిన సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు. ఆసక్తి గల మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908038827 సంప్రదించాలన్నారు. అదే విధంగా ఈ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు శిక్షకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శిక్షకులకు గౌరవ వేతనం అందించడం జరుగుతుందని, ఆసక్తిగల శిక్షకులు 8977748838,9908038827లో సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలంలో బిసి సంఘం, టియుఎఫ్, ప్రగతి పాఠశాలలో, బిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో నూనె రాజేశం, పోతు జ్యోతి రెడ్డి, అబ్బు కేశవరెడ్డి, జనగామ రవికుమార్, నల్లూరి లింగయ్య, కదర కళాధర్ రెడ్డి, కొలిపాక సారయ్య, చెలుకల జవహర్, కె.ఐలయ్య, కొలిపాక రాజ్యలక్ష్మి, కొండ సమ్మయ్య, కొదురుపాక రామచందర్, గోవర్ధన్ రావు, స్వాతి, కోమలత, రజిత, ఇందిరా, అపూర్వ, శ్యామల, శైలజ, జ్యోతి, మోనిక, ఉషా, రమ్య, బిందు, వసంత, అసం తిరుపతి, బొంకూరి పోశం, ఇరుగురాల సంతోష్, మల్యాల మోహన్ గౌడ్, సదానందం, కన్నూరి సది, ఆసం రాజు, గుండ శంకరయ్య, దొడ్డ సంతు, బూస కనకయ్య, ఒడితల శ్రీనివాస్, బర్ల కనకయ్య తదితరులున్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనములు నడపవద్దని ఎంవిఐ వంశీకృష్ణ అన్నారు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎం బి ఐ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల బారిన పడి ఎన్నో కుటుంబాలు అనాథలైపోతున్నాయన్నారు క్యాన్సర్ ఎయిడ్స్ ఇతర ప్రాణాంతక వ్యాధుల కంటే రహదారి ప్రమాదాలలోనే ప్రాణ నష్టం జరుగుతుందని పరిమితినిఅటోలోఅనుమతించవద్దని రహదారి భద్రత నియమాలను సక్రమంగా పాటించడం ద్వారాప్రమాదాలను నివారించవచ్చు అన్నారు అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్లె మహేష్ హెచ్ఎం సునీత ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

## నెలరోజులుగా వృథా అవుతున్న మంచినీరు పట్టించుకోని అధికారులు

... గోదావరిఖని ,ప్రభాతవార్త:

.... రామగుండంలోని ఊర్వశి థియేటర్ గల్లి సమీపంలోని కాల్వ వద్ద మంచినీటి పైపు పగిలి నెల రోజులుగా నీరు వృథాగా పారిపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగిలిన పైపు నుంచి నిరంతరం నీరు కారుతుండటంతో రోడ్డు మొత్తం తడిసిపోతుండగా, కాల్వలోకి వృథాగా నీరు చేరుతోంది. ఇప్పటికే నీటి కొరత ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఇలా మంచినీరు వృథా కావడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే పగిలిన పైపును మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని వారు కోరుతున్నారు.

## విద్యతోనే సమానత్వం సాధ్యం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు విద్య ద్వారానే సమానత్వం సాధ్యమని నిరూపించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్, ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజ మార్పుకు బాటలు వేసిన మహానీయురాలు అని కొనియాడారు. మహిళా విద్య, పేద విద్యార్థుల ప్రోత్సాహం, సామాజిక సమానత్వం వంటి ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు రాజన్నతోపాటు సమతా సైనిక దళ్ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో విశ్వభారతి విద్యార్థినుల రికార్డు గచ్చిబౌలి వేదికగా అరుదైన ఘన త....

. గోదావరిఖని ,ప్రభాతవార్త: .



... హైదరాబాద్‌లోని గచ్చిబౌలి క్రీడామైదానంలో ఇటీవల నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో రామగుండం ఎన్టీపీసీ విశ్వభారతి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినులు నక్షత్ర, తొమ్మిదో తరగతి, శాన్విక, ఐదో తరగతి అరుదైన రికార్డు సాధించి ఘనతను సొంతం చేసుకున్నారు. నాట్యాచార్య దగ్గుల జ్యోతిర్మయి పర్యవేక్షణలో కఠిన సాధన చేసిన ఈ విద్యార్థినులు కూచిపూడి నృత్యంలో విశేష ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించారు. శాస్త్రీయ నృత్యంపై వారి అంకితభావం, క్రమశిక్షణ ఈ విజయానికి దోహదపడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నృత్య విద్యను నేర్చుకోవడంలో విద్యార్థినుల తల్లిదండ్రులు రజిత, నరేష్ పూర్తి ప్రోత్సాహం అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, ప్రధానోపాధ్యాయుడు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

.... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు గుండ్ల లక్ష్మీ ప్రసన్న అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్య అతిథిగా పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు. మహిళల విద్య, శూద్రులు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి కులవ్యవస్థ, పితృస్వామ్య ధోరణులకు వ్యతిరేకంగా పోరాడిందని గుర్తు చేశారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ఆమె ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గొడిసెల ప్రణీత్, అభిషేక్, చైత్ర, ప్రహర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కర ణ.



... గోదావరి ఖని, ప్రభాత వార్త: .

.... సింగరేణి ఆర్జీ-వన్ ఏరియాలోని జిడికె-వన్ ఇంక్లైన్ గని ఆవరణలో ఏఐటీయూసీ పిట్ కమిటీ ఆధ్వర్యంలో రెండు వేల ఇరవై ఆరు నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ-వన్ బ్రాంచి ఉపాధ్యక్షుడు సంకె అశోక్, పిట్ కార్యదర్శి మానాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఉప్పులేటి తిరుపతి, ఎం. మల్లయ్య, కొప్పుల లింగయ్య, పి. రమేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే గనుల కమిటీ, భద్రతా కమిటీ సభ్యులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన సంవత్సరం గనికార్మికులకు సుఖశాంతులు, భద్రతతో కూడిన పని వాతావరణాన్ని అందించాలని ఆకాంక్షించారు. కార్మిక హక్కుల పరిరక్షణ, భద్రత, సంక్షేమమే ఏఐటీయూసీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## అసంపూర్తి ఇందిరమ్మ ఇళ్లకు నిధులు మంజూరు చేయాలి

. గోదావరి ఖని, ప్రభాత వార్త:



రామగుండం నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం అసెంబ్లీలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి అంశాలను ఆయన ప్రస్తావించారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అయితే ప్రతి ఏడాది వరదల సమయంలో ఈ ఇళ్లు నీట మునిగి తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరమ్మతులు చేపట్టి అర్హులైన నిరుపేదలకు ఇళ్లు అందించవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలోనే సుమారు పదిహేడు వేల మందికి పైగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికులు అధికంగా ఉన్నారని, వారి జీవన భద్రత దృష్ట్యా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అవసరమని తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వెల్లడించారు.

## సానిటేషన్ స్పెషల్ డ్రైవ్

గోదావరి ఖని, ప్రభాత వార్త:



.....రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 4, 5, 28,29,30 డివిజన్లలో రెండవ రోజు శనివారం సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. గోదావరి పుష్కర ఘాట్ , గంగా నగర్ ఫ్లై ఓవర్ , భీమయ్య కాలనీ , పవర్ హౌస్ కాలనీ , పాముల పేట , హౌజింగ్ బోర్డు కాలనీ ,లింగాపూర్ , ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధులు ఊడ్చి శుభ్రం చేయడంతో పాటు మురుగు నీటి కాలువల్లో పూడిక తీసి తరలించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) . రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , ఎకో వారియర్స్ ప్రతినిధి మహేందర్ , ఆర్ పి లు పాల్గొన్నారు. ఆదివారం 1, 6, 7, 8, 24, 31 డివిజన్లలో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది



## విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటాం యాభై ఏళ్ల వయసు నుంచే పెన్షన్ ఇవ్వాలి...

.. గోదావరి ఖని, ప్రభాత వార్త:....



రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లో ముఖ్య మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు యాభై సంవత్సరాల వయసు నుంచే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అలాగే పుస్తెలు, మట్టెలు తయారీ పనులు పూర్తిగా విశ్వబ్రాహ్మణులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆభరణాల దుకాణాల్లో ఇవి విక్రయించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విశ్వబ్రాహ్మణులు ప్రధానంగా సూక్ష్మ పనులు, కంటి చూపుపై ఆధారపడిన వృత్తులు నిర్వహిస్తారని తెలిపారు. వయసు పెరిగే కొద్దీ ఈ పనులు చేయడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు. అందువల్ల ఈ వర్గానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఉపాధి, భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



జూలపల్లి,ప్రభాతవార్త:

మండలం తేలుకుంట గ్రామంలో ఇటీవల మరణించిన కొత్తూరు గ్రామస్తుడైన తోడేటి సాయికిరణ్ నివాసానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,25 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,వార్డు సభ్యులు గోడిశెల కృష్ణ,సంగెం వేణుగోపాల్,కత్తెర్ల చంద్రశేఖర్,కొత్తూరు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదో తేదీన బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత సమావేశం కార్పొరేషన్‌పై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యం

... గోదావరి ఖని, ప్రభాత వార్త: ....



.. రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల ఐదో తేదీన నిర్వహించనున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. సోమవారం ఉదయం పదకొండు గంటలకు అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరగనుందని పేర్కొన్నారు. రామగుండం కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో డివిజన్‌ల వారీగా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ గులాబీ జెండాను కార్పొరేషన్‌పై ఎగురవేయడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పేరిట చేసిన విధ్వంసం, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన తీరును ప్రతి ఇంటికీ తీసుకెళ్లేలా పార్టీ శ్రేణులను సమయత్తం చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం కూడా ఈ సమావేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ-మండల పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కాశ్మీర్‌ను తలపించిన ఖని.

## మంచు దుప్పటితో కప్పిన బొగ్గు ప్రాంతం.

... గోదావరిఖని, ప్రభాతవార్త;

.... ఖనిలో అరుదైన దృశ్యం కనిపించింది. ఒక్కసారిగా కురిసిన చలి,





పొగమంచు కలిసి బొగ్గు ప్రాంతాన్ని తెల్లని మంచు దుప్పటితో కప్పినట్లుగా మార్చాయి. గనుల పరిసరాలు పూర్తిగా మంచుతో నిండినట్లుగా కనిపించడంతో కాశ్మీర్ ప్రాంతాన్ని తలపించాయి. ఉదయాన్నే గనికి చేరుకున్న కార్మికులు ఈ అపూర్వ దృశ్యాన్ని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. చెట్లు, బొగ్గు గుట్టలు, రహదారులు అన్నీ తెల్లగా మెరిసిపోతూ చలి తీవ్రతను తెలియజేశాయి. ఖనిలో ఇలా మంచు కమ్ముకోవడం చాలా అరుదని స్థానికులు చెబుతున్నారు. చలి తీవ్రతతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికే వెనుకంజ వేశారు. అయితే ఈ సహజ సౌందర్యం చూసేందుకు పలువురు ఆసక్తి చూపారు.

## ఉరివేసుకొని రైతు ఆత్మహత్య

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన రైతు దొడ్డ స్వామి (53) శనివారం రోజున ఇంటిముందు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆయన కొంతకాలంగా కడుపునొప్పి లివర్ సమస్యలతో బాధపడుతూ మానసికంగా కృంగిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఈ దారుణానికి పాల్పడ్డాడని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ తెలిపారు.

## మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి




పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహిళలు చట్టాల పట్ల కొంత అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జైలు లీగల్ సర్వీస్ అథారిటీ సంయుక్తంగా మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వ అర్జెంటు స్కీములు, చట్టాల పట్ల అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ వంగార భవాని తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ, మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మన చుట్టుపక్కల



జరిగే హింస, చట్ట విరోధ కార్యక్రమాలను అడ్డుకోవడానికి మన వంతు ప్రయత్నం చేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, జిల్లా బీసీ సంఘం చైర్మన్ అధికారి రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఏర్పడి సత్యనారాయణ, డిపిఎంలు వెంకటరమణ, కే.రవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులు దుర్వినియోగం

### కార్యదర్శి సస్పెండ్
### 4 లక్షల 17 వేల 175 రూపాయలు సొంతానికి వాడకం

సుల్తానాబాద్, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ నిధులు వన్ను దుర్వినియోగం చేసినందుకు సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామంలో 202425 ఆర్థిక సంవత్సరానికి గాను 6 లక్షల 31 వేల 57 రూపాయల ఇంటి పన్ను వసూలు చేసి కేవలం 3 లక్షల 87 వేల 382 రూపాయలు మాత్రమే ఎస్.టి.ఓ లో దాఖలు చేశారని , మిగిలిన 2 లక్షల 43 వేల 675 రూపాయలు దుర్వినియోగం చేశారని కలెక్టర్ తెలిపారు. కార్యదర్శి శ్రీనివాస్ పై నవంబర్ 6న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో విచారణ నిర్వహించగా 10 రోజులలో పెండింగ్ ఇంటి పన్ను చెల్లిస్తానని హామీ ఇచ్చారని, ఈ అంశంపై మండల అధికారి విచారణ నిర్వహించగా మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపు కోసం 2 లక్షల 56 వేల 500 రూపాయలు వసూలు చేసి 2 లక్షల 18 వేలు మాత్రమే చెల్లించారని , ఇక్కడ మరో 38 వేల 500 రూపాయల డబ్బులు దుర్వినియోగం చేసినట్లు గుర్తించామని అన్నారు. కార్యదర్శి ఇంటి పన్ను డబ్బులు 2 లక్షల 43 వేల 675 రూపాయలు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలలో 38 వేల 500 రూపాయలు, టిఎస్ బీ పాస్ ఖాతా నుంచి మరో లక్ష 35 వేల రూపాయలు దాన్ని తిరస్కరించి మొత్తం 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వాడుకున్నట్లు తేలిందని కలెక్టర్ పేర్కొన్నారు. 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వినియోగించిన పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేస్తూ, విచారణ ముగిసే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## రోడ్డు భద్రత... ప్రతీ ఒక్కరి బాధ్య త ఆర్టీఓ రంగా రావు రోడ్డు భద్రతపై అవగాహన



పెద్దపల్లి, ప్రభాతవార్త:

రోడ్డు భద్రత... ప్రతీ ఒక్కరి బాధ్యతని పెద్దపల్లి ఆర్టీఓ రంగా రావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలోని సెయింట్ ఆన్ హైస్కూల్, పెద్దకల్వలలోని నోబెల్ స్కూల్, కనుకుల జడ్పీహెచ్ఎస్ పాఠశాల, గాయత్రి విద్యానికేతన్ పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా జిల్లా రవాణా కార్యాలయం ఎదురుగా, బసంతనగర్ టోల్ గేట్ వద్ద హెల్మెట్ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని ఆపి వారికి పూలు ఇచ్చి గౌరవపూర్వకంగా హెచ్చరించారు. ప్రాణం విలువను గుర్తు చేస్తూ హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. ప్రతీ ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ మసూద్, ఎఎంవిఐ మధు తదితరులున్నారు.

## ఎన్నికల వ్యాయ పరిశీలకులకు ఖర్చుల వివరాలను అందజేసిన సర్పంచులు

తుర్కపల్లి ,జనవరి 3 ప్రభాతవా ర్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామపంచాయతీ పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల్లో ఖర్చు చేసిన తమ ఎలక్షన్ల ఖర్చు వివరాలను వ్యాయా పరిశీలకులకు శనివారం అందజేశారు. గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీలో సర్పంచులు, వార్డు సభ్యులుగా పోటీలో నిలిచిన అభ్యర్థులు వ్యాయ పరిశీలకులకు ఎలక్షన్ ఖర్చుల లెక్కలను, బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్ లను, ఖర్చుల వివరాలను అందజేసినట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు

## పూర్తిస్థాయి సర్పంచ్ ఫోరమ్ ఏర్పాటు కావాలి.

.ఆలేరు, జనవరి 3 ,ప్రభాతవార్త:

ఆలేరు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పూర్తిస్థాయిలోనే ఫోరం ఏర్పాటు చేయాలని టంగుటూరు గ్రామ సర్పంచ్ జుకంటి అనిల్ కుమార్ ఆరోపించారు. శనివారం ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లాలో సర్పంచుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., నిన్న కొంతమంది సర్పంచులు ఫోరమ్ ఏర్పాటు చేసినట్టు సోషల్ మీడియాలో చూసినట్లు తెలిపారు. అయితే ఆ ఫోరమ్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో కాకుండా, ఒకే రాజకీయ పార్టీకి చెందిన సర్పంచులతో మాత్రమే ఏర్పాటు చేసిన ఫోరమ్‌లా కనిపిస్తోందని వారు అభిప్రాయపడ్డారు. అందువల్ల దాన్ని పూర్తిస్థాయి మండల సర్పంచ్ ఫోరమ్‌గా భావించలేమని స్పష్టం చేశారు. మండల అభివృద్ధి, గ్రామాల సమస్యల పరిష్కారం కోసం అన్ని గ్రామాల, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచులు కలిసి ఒకే వేదికపై సమైక్యంగా ఫోరమ్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా సర్పంచులందరూ ఐక్యంగా ముందుకు వస్తేనే నిజమైన ప్రజాస్వామ్య సర్పంచ్ ఫోరమ్ ఏర్పాటు సాధ్యమవుతుందని తెలిపారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు

తుర్కపల్లి ,జనవరి 3 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు కోనాపురం ,గంధ మల్ల ,మాదాపురం, చిన్న లక్ష్మాపురం, దత్తాయపల్లి, వాసాలమర్రి ,కొండాపురం, వెంకటాపురం, బిలియా నాయక్ తండ, మల్కాపురం మోతీరాం తండా గ్రామాల్లో శనివారం సర్పంచుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 7 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో ,గ్రామవీధులన్నీ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సోమల వెంకటేశం ,చాడ కర్ణాకర్ రెడ్డి, బొత్త రాములు, సీత రాజు, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, జేరిపోతుల కర్ణాకర్, దొమ్మాట అనురాధ బాబు, శివరాత్రి లావణ్య జహంగీర్,కర్రె మాధవి కరుణాకర్, గుగులోతు మోతీరామ్,ధరావత్ కామీలి, సోన్నాయిల రఘు, ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు ,ఆశా వర్కర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు